1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

వెలుగు

SHANMUKHAVELUGU

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

సంపుటి : 3 సంచిక : 88 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 02 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 88 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Thursday 02 April 2026 PAGES : 8 PRICE : 3/-



జగన్ కొత్త పల్లవి.. రాజధానికి ప్లాన్ బీ పేరిట వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 01)

రాజధాని అంశంలో మాజీ సీఎం జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతికి బదులుగా కొత్త రాజధానిని ఆయన ప్రతిపాదించారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాజధానికి ప్లాన్ బీ పేరిట జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు."విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని చేయండి. మచిలీపట్నం నుంచి విజయవాడకు దూరం 70 కి.మీ. విజయవాడ నుంచి గుంటూరుకు 40కి.మీ. ఈ ప్రాంతంలో మొత్తం 110 కి.మీ హైవే ఉంది. మవిగన్ పేరుతో రాజధాని ప్రాంతాన్ని ప్రకటించండి. ఆ పేరు వింటే జగన్ గుర్తొస్తాడనుకుంటే వేరే పేరు పెట్టండి" అని జగన్ వ్యాఖ్యానించారు.



అమరావతి ఇక అజేయం.. అజరామరం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 01)

ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. "రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం.. అజరామరం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతాం. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకూ ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు" అని సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

శ్రీరాముని ఆశీస్సులతో ధర్మపాలన అందిస్తాం

ఒంటిమిట్టలో సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 01)

శ్రీరాముడి ఆశీస్సులతో, ఆయన చూపిన మార్గంలో ధర్మాన్ని అనుసరించి రాష్ట్రంలో ధర్మబద్ధమైన పాలన అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాముడి పేరు వినగానే సుపరిపాలన, రామరాజ్యం గుర్తుకు వస్తాయని, అదే స్ఫూర్తితో తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఆయన తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

అంతకుముందు, ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు టీటీడీ అధికారులు, పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ నయనానందకరమైన కల్యాణ వేడుకను వేలాది మంది భక్తులు కనులారా వీక్షించారు. అనంతరం అర్చకులు ముఖ్యమంత్రిని ఆశీర్వదించి, స్వామివారి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా 'జై శ్రీరామ్' నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంపద, ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు. "రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్ట ఆలయాన్ని టీటీడీలో విలీనం చేసి, ఏటా బ్రహ్మోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నాం. ఈ రోజు మనకు ఎంతో పవిత్రమైనది" అని అన్నారు. ఇదే రోజు లోక్‌సభలో అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. "పూర్వం దేవేంద్రుడు పాలించిన రాజధాని అమరావతి అయితే, నేడు మనం నిర్మిస్తున్నది ప్రజారాజధాని అమరావతి. శ్రీరాముని ఆశీస్సులతో ధర్మాన్ని పాటించి మీకు అండగా ఉంటాం. రామరాజ్యంలాగే మీకు సుపరిపాలన అందిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు.

వ్యవసాయ సీజన్‌కు ముందే విద్యుత్ కనెక్షన్లు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 01)

పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీజన్ ప్రారంభమయ్యే నాటికి మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా అవసరమైన అన్ని చర్యలూ చేపట్టినట్లు చెప్పారు. ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లోవోల్టేజీ సమస్యలపై సీపీడీసీఎల్, నెడ్‌క్యాప్ అధికారులతో సమీక్షించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో ▶మిగతా 2లో

ఇసుక, మట్టి దందాలో ఎమ్మెల్యేల పాత్రను ఉపేక్షించం

వైకాపా వలసవాదులతో జాగ్రత్త!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 01)

ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణాలో ఎమ్మెల్యేల పాత్రను ఉపేక్షించేది లేదని తెదేపా ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రెవెన్యూ విషయాల్లోనూ ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దన్నారు. పార్టీయే సుప్రీం అని, పార్టీ బీ ఫామ్ ఇస్తేనే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామన్న సంగతిని అందరూ గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన తెదేపా ప్రాంతీయ సమన్వయకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి లోకేశ్ మాట్లాడారు. సమన్వయకర్తలు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, బీదా రవిచంద్ర, సుజయ్‌కృష్ణ రంగారావు, దామచర్ల సత్య, దీపక్‌రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి, వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూలత ఉన్నా.. ఒకరిద్దరు ఎమ్మెల్యేల తీరుతో పార్టీకి నష్టం జరుగుతుంటే ఉపేక్షించేందుకు అధినేత సిద్ధంగా లేరని లోకేశ్ వ్యాఖ్యానించారు.

త్వరలోనే మిగిలిన పదవులూ భర్తీ

వైకాపా నుంచి కొంతమంది తెదేపాలోకి వస్తామంటున్నారని కొందరు సమన్వయకర్తలు లోకేశ్ దృష్టికి తేగా, ▶మిగతా 2లో

ఇరాన్ యుద్ధంలోకి సౌదీ, యూఏఈ..?

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 01)

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోన్న నేపథ్యంలో వాల్‌స్ట్రీట్ జర్నల్ సంచలన కథనాన్ని ప్రచురించింది. టెహ్రాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(ఖూజు) పాల్గొనేందుకు సిద్ధమైనట్లు ఆ కథనం పేర్కొంది. ఇరాన్ తమ దేశంపై ఎన్ని దాడులు చేసినప్పటికీ ఓపికతో ఉన్న యూఏఈ ప్రస్తుతం అమెరికాతో చేతులు కలపనున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ హర్మూజ్‌ను మూసివేయడం వల్ల తమ దేశం ఇప్పటికే చాలా నష్టపోయిందని.. ఇకపై ఆవిధంగా జరగకూడదనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపింది. అదే జరిగితే ఇరాన్ యుద్ధంలో నేరుగా పాల్గొన్న మొదటి పర్షియన్ గల్ఫ్ దేశంగా యూఏఈ నిలవనుంది. గతంలో తమ వైమానిక స్థావరాలను అమెరికా(ఖూ) సైన్యం ఉపయోగించుకొనేందుకు అనుమతించని సౌదీ అరేబియా.. ప్రస్తుతం అందుకు అంగీకరించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ తెలిపింది. హర్మూజ్ జలసంధిని తెరిపించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు తమ దేశం మద్దతిస్తోందని అధికారిక వర్గాలు పేర్కొన్నట్లు వెల్లడించింది.



ప్రపంచ దేశాల మద్దతు కోసం ప్రయత్నం..

ఇరాన్‌పై దాడుల కోసం యూఏఈ రహస్యంగా ప్రపంచ దేశాలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇందులోభాగంగానే అక్కడి నేతలు ఇరాన్‌పై చర్యలకు అధికారం ఇచ్చే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అవసరమైతే బలప్రయోగం చేసైనా.. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఒక కూటమిని ఏర్పాటుచేయాలని యూఏఈ దౌత్యవేత్తలు అమెరికా సహా యూరప్, ఆసియాలోని కీలక దేశాలను కోరుతున్నారు. ▶మిగతా 2లో

పోలవరానికి మరో రూ.1,301 కోట్లు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 01)

పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం మరో రూ.1,301 కోట్లు అడ్వాన్స్ నిధులు విడుదల చేసింది. ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,508 కోట్లు ఇచ్చింది. తాజా పద్దుతో కలిపి మొత్తం రూ.2,809 కోట్లు అందాయి. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్‌లో సవరించిన అంచనాల మేరకు నిధులను రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా తెచ్చుకున్నట్లైంది. గతంలో అందించిన రూ.1,508 కోట్ల పద్దులో రూ.600 కోట్లు ప్రాజెక్టు పనులకు, రూ.300 కోట్లు పునరావాసం, ▶మిగతా 2లో


అమరావతి రైతుల కన్నీళ్లే ఈ చట్టానికి పునాది: కేంద్ర మంత్రి పెమ్మసాని

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 01)

ఆంధ్రుల కలల రాజధాని అమరావతిఅని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అమరావతికి చట్టబద్ధత బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన అనంతరం స్పీకర్ ఓం బిర్లా చర్చకు అనుమతించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. "రాజధాని అమరావతి బిడ్డగా ఈ సభలో ప్రసంగించడం నా అదృష్టం. అమరావతి కోసం భూములు త్యాగం చేసిన రైతులకు అభినందనలు. ఏకైక రాజధానిగా అమరావతిని ఏర్పాటుచేయాలి. రాజధాని ఉద్యమంలో పోరాడిన మహిళలకు జేజేలు. రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాల భూమిని సమీకరించిన వ్యక్తి సీఎం చంద్రబాబు. ఆయనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకమే అమరావతి. వికేంద్రీకరణ పేరుతో అప్పటి సీఎం జగన్ మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారు. ▶మిగతా 2లో



నాటో కూటమి నుంచి వైదొలగే యోచనలో అమెరికా... ట్రంప్ వ్యాఖ్యలు దేనికి సంకేతం?



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 01)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, నాటో సైనిక కూటమిపై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నాటో ఒక 'కాగితపు పులి' అని అభివర్ణిస్తూ, కూటమి నుంచి వైదొలగే విషయం పునఃపరిశీలన స్థాయి కూడా దాటిపోయింది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో సైనిక ఘర్షణ విషయంలో యూరప్ మిత్రదేశాలు మద్దతు ఇవ్వకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇరాన్‌తో యుద్ధం, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు నాటో దేశాలు ముందుకు రాకపోవడాన్ని ట్రంప్ తప్పుపట్టారు. ఈ విషయంలో మిత్రదేశాలు 'పిరికిపందలు' అంటూ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఘాటుగా పోస్ట్ చేశారు. బ్రిటన్‌కు చెందిన 'ది టెలిగ్రాఫ్' ▶మిగతా 2లో

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ సీజన్‌కు ముందే విద్యుత్ కనెక్షన్లు

లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కొనుగోలు వ్యయం తగ్గించుకోవడానికి పునరుత్పాదక విద్యుత్ వినియోగం పెంచుకోవాలి. నియోజకవర్గానికి ఒక నమూనా సోలార్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. విద్యుత్ వినియోగదారుల సంతృప్తస్థాయిని 90 శాతానికి పెంచాలి' అని ఆదేశించారు. సమావేశంలో సీఎండీలు పుల్లారెడ్డి, శివశంకర్ పాల్గొన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసే దిశగా.. పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేయాలని రవికుమార్ అన్నారు. 'ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సౌర విద్యుత్ కనెక్షన్లతో పాటు వేసవి ముగిసే నాటికి ప్రతి నియోజకవర్గంలో 6 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలి. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి. సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 11 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణం ఇవ్వాలి. వినియోగదారుల అనుమతితో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలి' అని మంత్రి ఆదేశించారు.

పోలవరానికి మరో రూ.1,301 కోట్లు

భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించింది. కేంద్రం ఇచ్చిన అడ్వాన్స్‌లో 75% ఖర్చు చేస్తేనే తదుపరి అడ్వాన్స్ నిధులు దక్కుతాయి. గతంలో ఖర్చుచేసిన రూ.300 కోట్లు కేంద్రం రీయింబర్స్ చేయలేదు. లక్ష్యం మేరకు పనులు చేసినప్పటికీ, వివిధ కారణాలు చూపుతూ ఆ మొత్తం ఇవ్వలేదు. ఇటీవల కేంద్ర జల్‌శక్తి కార్యదర్శి కాంతారావు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చినప్పుడు రాష్ట్ర అధికారులు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. చేసిన పనులను ప్రత్యక్షంగా చూపించారు. దీంతో ఆయన దిల్లీ వెళ్లి ఈ పెండింగ్ సమస్యను పరిష్కరించారు. పోలవరానికి సంబంధించి సింగిల్ నోడల్ ఖాతాకు కేంద్రం నిధులు విడుదల చేయడం ఇదే చివరిసారి. ఇకపై స్పర్శ్ విధానంలో మాత్రమే నిధులు ఇవ్వనుంది. అంటే కేంద్రం ఇచ్చే అడ్వాన్స్ నిధులు ఇప్పటిదాకా రాష్ట్ర ఖజానాకు వచ్చేవి. అక్కడి నుంచి పోలవరం సింగిల్ నోడల్ ఏజెన్సీకి ఇచ్చేవారు. ఆ ఖాతా నుంచి బిల్లులు చెల్లించేవారు. ఇకపై స్పర్శ్ ద్వారా కేంద్రమే నేరుగా నిధులు ఇవ్వనుంది. పనిచేసిన మేరకు బిల్లు సమర్పించిన వెంటనే నిధులు విడుదల చేస్తుంది.

ఇసుక, మట్టి దందాలో ఎమ్మెల్యేల పాత్రను ఉపేక్షించం

'వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. మనం అధికారంలో ఉన్నందునే తెదేపాలోకి వస్తామంటున్నారు. అవసరార్థం వచ్చే అవకాశవాదులు కొనసాగుతారన్న గ్యారంటీ లేదు. వారిని చేర్చుకోవడంపై ఆచితూచి వ్యవహరించాలి. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవారికి ప్రాధాన్యమిద్దామ'ని బదులిచ్చారు. రాష్ట్రంలో సుమారు 10% మార్కెట్ కమిటీలు, పీఏసీఎస్ పాలకవర్గాల్లో పదవులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేద్దామని లోకేశ్ పేర్కొన్నారు. 'ఎమ్మెల్యేల నుంచి జాబితాలు తీసుకోండి. వారు ఇవ్వకపోతే పార్టీ బ్యాక్ ఆఫీస్ నుంచి సమాచారం తీసుకుని అర్హులను ఎంపిక చేయండ'ని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సిద్ధం చేయాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మరింత చురుగ్గా పనిచేయాలని ఆదేశించారు.

ఇరాన్ యుద్ధంలోకి సౌదీ, యూఏఈ..?

ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే ఇరాన్ హర్మూజ్‌ను పూర్తిగా తన అధీనంలోకి తీసుకొని.. ప్రపంచ ఆర్థికవ్యవస్థను పతనం చేస్తుందని అందరికీ వివరిస్తున్నారు.

ఇరాన్‌కు వ్యతిరేకంగా గల్ఫ్ దేశాలు

తమ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగిస్తుండడంతో గల్ఫ్ దేశాల ప్రజలు ఇరాన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ తెలిపింది. టెహ్రాన్ ప్రభుత్వం బలహీనపడే వరకు లేదా అధికారం నుంచి తొలగిపోయే వరకు యుద్ధం కొనసాగించాలని కోరుకుంటున్నారు. ఆయా దేశాలు తమ సైన్యాన్ని స్వయంగా రంగంలోకి దించనప్పటికీ.. అమెరికాకు రహస్యంగా మద్దతునిస్తున్నాయి. ఇరాన్‌పై పట్టు సాధించాలంటే దశాబ్దాలుగా ఇరాన్ నియంత్రణలో ఉండి.. యూఏఈ హక్కులు కోరుతున్న అబు మూసా వంటి వ్యూహాత్మక ద్వీపాలను ఆక్రమించుకోవాలని యూఏఈ అమెరికాకు సూచించింది.

పెరుగుతున్న దాడులు.. ఆర్థిక పర్యవసానాలు

యూఏఈ యుద్ధంలోకి నేరుగా ప్రవేశించకపోయినా ఇరాన్ ఆ దేశంపై దాడులు తీవ్రతరం చేస్తోంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలపై దాదాపు 2,500 క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. తమకు వ్యతిరేకంగా సైనిక చర్యకు మద్దతిచ్చే గల్ఫ్ దేశాల్లోని పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది. హర్మూజ్‌ను తెరవడానికి, ఇరాన్ క్షిపణి సామర్థ్యాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే పరిస్థితులు తీవ్రంగా మారుతాయని హెచ్చరించింది. నిరంతర దాడుల వల్ల విమాన ప్రయాణాలకు అంతరాయం కలగడంతో యూఏఈ పర్యాటకం తీవ్రంగా ప్రభావితమయ్యింది.

ఇరానీయులకు యూఏఈలోకి నిషేధం..

ఇరాన్ ప్రతీకార దాడుల కారణంగా టెహ్రాన్ ప్రజలు తమ దేశంలోకి ప్రవేశించడంపై యూఏఈ నిషేధం విధించినట్లు పలు విమానయాన సంస్థలు వెల్లడించాయి. దేశంలో గోల్డెన్ వీసాలు ఉన్నవారిని ఇందులో నుంచి మినహాయించినట్లు తెలిపాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సిఉంది.

హర్మూజ్‌ను తిరిగి తెరవగలరా?

ఐక్యరాజ్యసమితి మద్దతుతో హర్మూజ్‌ను తిరిగి తెరవడానికి యూరప్, ఆసియా దేశాలు చేస్తున్న ప్రయత్నాల్లో చేరడానికి యూఏఈ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఆ విధంగా జరగకపోతే.. అమెరికాతో కలిసి, సైనిక చర్య చేపట్టడానికి సైతం ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందుకోసం సమీపంలోని భూభాగం పైనా నియంత్రణ అవసరమని యూఏఈ భావిస్తోంది. అయితే అక్కడి భూభాగంపై నియంత్రణ సాధించడం సంక్లిష్టమైన, ప్రమాదకరమైన ఆపరేషన్ అని నిపుణులు అంచనా వేస్తున్నారు.

అమరావతి రైతుల కన్నీళ్లే ఈ చట్టానికి పునాది: కేంద్ర మంత్రి పెమ్మసాని

29 వేల మంది రైతులకు జరిగిన అన్యాయం, అవమానంపై చర్చించాలి. 'న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు' పేరుతో రాజధాని ప్రాంత మహిళలు యాత్ర చేపడితే వేధించారు. మహిళా రైతులను మేకులు ఏర్పాటుచేసిన లాఠీలతో జగన్ కొట్టించారు. వారి కన్నీళ్లే ఈ చట్టానికి పునాదిగా మారాయి. జగన్ అణిచివేత వల్లే అమరావతి ఒక ఉద్యమంలా మారి దేశాన్ని ఆకర్షించింది.

ఆ అనుమానానికి ఇది ముగింపు

రాష్ట్రాభివృద్ధిలో రాజధాని కీలక పాత్ర పోషిస్తుంది. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలు ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఏపీ ఆర్థిక అభివృద్ధిలో అమరావతి కీలకంగా మారాలి. రాష్ట్ర రాజధాని నిర్ణయం, మార్పు కేంద్రం పరిధిలో ఉంటుందని 2022లో సుప్రీంకోర్టు చెప్పింది. రాష్ట్రంలో రాజకీయ అస్థిరత్వం ఉంటే పెట్టుబడులు రావు. ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉంటుందా? అన్న అనుమానానికి ఈ చట్టసవరణ ముగింపు పలుకుతుంది. అమరావతి నిర్మాణం చంద్రబాబు ఆశయం. కూటమి ఐక్యతకు కంకణబద్ధుడైన వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్. రాజధానికి చట్టబద్ధత ఇచ్చేందుకు అంగీకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు" అని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

నాటో కూటమి నుంచి వైదొలగే యోచనలో అమెరికా... ట్రంప్ వ్యాఖ్యలు దేనికి సంకేతం?

పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, నాటో నుంచి వైదొలగడం గురించి మాట్లాడుతూ, "అవును, ఈ విషయం గురించి ఇక ఆలోచించడానికేమీ లేదు. నేను నాటోను ఎప్పుడూ కాగితపు పులిగానే చూశాను, ఈ విషయం పుతిన్‌కు కూడా తెలుసు" అని స్పష్టం చేశారు."మేం ఉక్రెయిన్ విషయంలో వారికి (నాటో దేశాలకు) అండగా నిలిచాం. కానీ ఇరాన్ విషయంలో వారు మాకు మద్దతుగా నిలవలేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన అభిప్రాయానికి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా మద్దతు తెలిపారు. "మనకు అవసరమైనప్పుడు సైనిక స్థావరాలను నిరాకరించే మిత్రదేశాలతో కూటమి వల్ల ప్రయోజనం ఏమిటి?" అని ప్రశ్నించారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాలు తమ సైనిక స్థావరాలను, గగనతలాన్ని ఉపయోగించుకోవడానికి అమెరికాకు అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే.మిత్రదేశాల వైఖరితో 77 ఏళ్ల నాటి నాటో కూటమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఈ పరిణామాలపై ఇరాన్ విషయంలో బుధవారం రాత్రి ట్రంప్ జాతినుద్దేశించి ప్రసంగించనున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. దీంతో ఆయన ఏం మాట్లాడతారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్



(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, ఏప్రిల్ 1)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మండల పరిధిలోని తలార్లపల్లె పంచాయతీలో బుధవారం పండుగ వాతావరణంలో జరిగింది. వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా, కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు ఇంటి వద్దకే గౌరవప్రదంగా ఆర్థిక సాయం అందుతోందని గుర్తు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. నెల మొదటి రోజే పెన్షన్ అందడంతో వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జి వి ఆంజనేయులు అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలని వినుకొండ నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, సీనియర్ నాయకులు మాదాల ఎలమంద, బైలదుగు తులసారావు, కిష్టం నాగమల్లేశ్వరరావు, మీసాల కిట్టయ్య, చెవుల పాపారావు యాదవ్, గుర్రపు నాయుడుపాలెం గ్రామపార్టీ అధ్యక్షులు కొత్తపల్లి రవి, ఎస్సీ నాయకులు ఆదామ్, భాగ్యరావు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

బిలాల్ నగర్‌లో ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

ఎన్‌టిఆర్ సామాజిక భద్రత పింఛన్లను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు 2వ డివిజన్ బిలాల్ నగర్‌లో లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అదే సమయంలో వారి ఆరోగ్య స్థితిగతులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1 వ తేదీ పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఒకటో తారీకు సెలవు దినం వస్తే ముందు రోజే పెన్షన్ అందిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మందికి ప్రభుత్వ పెన్షన్ 2,700 కోట్లు రూపాయలు పెన్షన్ అందిస్తున్నామని అన్నారు.ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 13 కోట్ల రూపాయల పింఛన్లు అందించినట్లు వివరించారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందే ఉంది అని అన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో దాదాపు 8 లక్షల మందికి ఎన్నో అవసరాలు ఉన్నాయని అన్నారు.. కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారికి అనుగుణంగా మంచి పథకాలు రూపొందిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ ఏసయ్య, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ కామేపల్లి శ్రీనివాసరావు, చిరంజీవి, రమేష్, గుంటూరు రాంబాబు, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో కమిషనర్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 1)

పట్టణంలోని 26 వార్డు 58వ బూత్ నందు ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిమిత్తం, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పల్నాడు జిల్లా టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ, మాజీ కౌన్సిలర్ షేక్ జానీ భాష వార్డులోని పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తారీఖున పెన్షన్ లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం సంక్షేమ అభివృద్ధిలో దూసుకెళ్తుందని అన్నారు. మాచర్ల నియోజవర్గం అభివృద్ధి పథంలో నడవడానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్, అధికారులు, జనసేన నాయకులు షేక్. ఫారుక్, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్‌గా పగడాల మల్లికార్జునరావు నియామకం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 1)

హిందూ ధర్మ ప్రచారం మరియు సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కో ఆర్డినేటర్‌గా పొదిలి పట్టణానికి చెందిన పగడాల మల్లికార్జునరావు నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ఛైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసులు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పనిచేసే ఈ ట్రస్ట్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధార్మిక సమావేశాల నిర్వహణలో మల్లికార్జునరావు కీలక పాత్ర పోషించనున్నారు.

సమాజ సేవలో భాగంగానే ఈ బాధ్యత : మల్లికార్జునరావు

తన నియామకంపై పగడాల మల్లికార్జునరావు స్పందిస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో హిందూ ధర్మ పరిరక్షణకు, ఆధ్యాత్మిక విలువల పెంపొందింపునకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంస్థ ఛైర్మన్ డాక్టర్ దాసరి శ్రీనివాసులుకు, మార్గదర్శకులు శివ స్వామికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మల్లికార్జునరావు నియామకం పట్ల పొదిలి పట్టణ ప్రముఖులు, ఆధ్యాత్మిక వేత్తలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.


అలగాయపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 1)

మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలోని అలాగాయపాలెం గ్రామం నందు ఏప్రిల్ 1వ తేదీ బుధవారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఎంపీడీవో బి సురేష్ ఆధ్వర్యంలో స్వర్ణ గ్రామం సిబ్బంది, భాస్కర్‌రావు, శ్రీనివాసరావు, సమతా రావు, కోటేశ్వరమ్మతో కలిసి టీడీపీ నాయకులు ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలటూరి ఆదామ్ ((గ్రామ పార్టీ అధ్యక్షుడు), కోమట్ల వెంకటరామిరెడ్డి, గుమ్మడి శ్రీనివాసులురెడ్డి, పెల్లేటి వెంకటరామిరెడ్డి, కోమట్ల శ్రీనివాసులురెడ్డి, రవి, వాయిల వెంకటేశ్వర్లు, వాయిల శీను, పెల్లేటి శ్రీనివాసులురెడ్డి, పాదాల గోపి, తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 1)

యర్రగొండపాలెం మండలం అమాని గుడిపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ఎర్రగొండపాలెం ఎంపీడీవో బండారు శ్రీనివాసులు పింఛనుదారులకు పంపిణీ చేశారు. ఈ పింఛన్ల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి నాయకులు పార్టీ కన్వీనర్ చిట్యాల వెంగల్ రెడ్డి పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి రామారావు నాయక్, గ్రామ సర్పంచ్ వైదన దివ్య కోటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అన్నవరపాడులో దోమలు నివారించే స్ప్రే చల్లించిన డివిజన్ అధ్యక్షులు ఆదినారాయణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నవరప్పాడు ఏరియాలో బుధవారం దోమల నివారణకు దోమలు మందును స్ప్రే చేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి నాయకులు యాలటూరి రవి, సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు, డివిజన్ శానిటేషన్ మేస్త్రి పాల్గొన్నారు.







షణ్ముఖ
తెలుగు
ప్రతి వార్త తెలుగు వైపు
తెలుగు దినపత్రిక
02.04.26 గురువారం

శాస్త్రోక్తంగా శ్రీ హరిహర క్షేత్రం

మహా పూర్ణాహుతి, మహా కుంభాభి షేకం

పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు,

శిద్దా సుధాకర్ దంపతులు,శిద్దా సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు

హాజరైన సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఏప్రిల్ 1)



మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ కుటుంబ సభ్యులు అధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. బుధవారం ఉదయం (తరువాయి 4లో...)

కనిగిరి వైసీపీ నుంచి ముగ్గురు సస్పెండ్

ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర కార్యాలయం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రియల్ 1)

కనిగిరి నియోజకవర్గంలోని ముగ్గురు నాయకులను వైసీపీ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కేంద్ర పార్టీ కార్యాలయం మంగళవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్న ఆరోపణలు తో నియోజకవర్గంలో కీలక నేతలుగా పని చేసిన మాజీ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర వైస్సార్సీపీ వైద్య విభాగం కార్య దర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ యాదవ్, ఆయన తల్లి వెలిగండ్ల మండలం వెదుల్లచెరువు సర్పంచ్ పెరుగు తిరుపతమ్మ, కనిగిరి రూరల్ మండల వైసీపీ మాజీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సస్పెండ్ చేయడం ఆశ్చర్యాన్ని కల్గించింది

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎన్నడూ చేయలేదు

డాక్టర్ పెరుగు మురళీకృష్ణ

ఈ సస్పెన్షన్ విషయమై డాక్టర్ పెరుగు మురళీకృష్ణను వెలుగు ప్రతినిధి ప్రశ్నించగా తాను, తన కుటుంబం మొదటి నుండి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కి వీరాభిమానులుగా ఉన్నామన్నారు. అదే విధంగా రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిసి నడుస్తున్నామన్నారు.... గత 15 సంవత్సరాలలో తాను ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని, పార్టీకి వ్యతిరేకంగా ఏ కార్యక్రమాలు, ఎలాంటి పనులు చేయలేదన్నారు. తాను పార్టీ కి ఎంత విశ్వాసంగా ఉన్నానో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. కానీ ఇలాంటి నిర్ణయం రావడం తనకు ఆశ్చర్యంగా ఉందన్నారు. అధిష్టానం కి తన పై తప్పుడు సమాచారం అందించి వుంటారేమో అన్నారు. వాస్తవాలు ఆలస్యంగానైనా అధిష్టానికి తెలుస్తాయని భావిస్తున్నాన్నారు.

ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నేటితో సాకారం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 1)

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకువచ్చి ఆమోదించడం శుభపరిణామమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మార్కాపురం నియోజకవర్గ ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం స్థానిక విశ్వనాధపురంలోని ఫైనాన్స్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ పట్ల ఉన్న అచంచలమైన నమ్మకంతోనే అమరావతి ప్రాంతంలోని 20,000 మంది రైతులు సుమారు 31 వేల ఎకరాల తమ అన్నం పెట్టే పొలాలను రాజధాని నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు. ఇంతటి భారీ స్థాయిలో భూసమీకరణ జరగడం ప్రపంచ చరిత్రలోనే అరుదని ఆయన కొనియాడారు. గత వైఎస్ఆర్ (తరువాయి 4లో...)

వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 1

మార్కాపురం జిల్లాకు తలమానికంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె అధికారులతో కలిసి ప్రాజెక్టు పనులు, ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ జూన్ 15 నాటికి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోజుకు 4 మీటర్ల మేర కాంక్రీట్ పనులు చేయాలన్నారు. ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా అవసరమైన డీజిల్, గ్యాస్ సరఫరా చేస్తామని వివరించారు. అంతకు ముందు కలెక్టర్ దోర్నాల మండలంలోని చిన్న దోర్నాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం ఆర్డీవో పి ప్రభాకర్, వెలుగొండ ప్రాజెక్టు ఎస్ఈ అబు తలీమ్, వెలుగొండ స్పెషల్ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, కంభం ఎస్‌డిసి శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)





నేటి నుంచి పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన

మార్కాపురం జిల్లాలో 406 పంచాయతీలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 1)

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రేపటి నుంచి గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేసింది. 2021లో నాటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించింది. వారి పదవీకాలం ఏప్రిల్ 1తో పూర్తికానున్న నేపథ్యంలో ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు నిర్వహించకపోవడంతో సర్పంచ్ స్థానంలో స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో పాలన సాగించనున్నారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవ సాయాధికారులు, ఈఓఆర్డీలు, ఎంఈఓలు తది తర మండల స్థాయి అధికారులను రెండు మూడు పంచాయతీలకు కలిపి ఒక స్పెషల్ ఆఫీసరును నియమించాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 924 గ్రామ పంచాయతీలు ఉండగా, మార్కాపురం జిల్లాలో 406 పంచాయతీలున్నాయి. ప్రతి పంచాయతీలో ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు ఉన్నప్పటికీ సర్పంచ్‌ల స్థానంలో స్పెషల్ ఆఫీసర్లును నియమించారు. గత ఏడాది డిసెంబరు 30న మార్కాపురం జిల్లా ఏర్పాటు కావడంతో మార్కాపురం, (తరువాయి 4లో...)

కనిగిరిలో ట్రిపుల్ ఐటి కి శ్రీకారం


(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 1)

పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు, పత్రికా ప్రకటనలకే పనులు పరిమితమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ట్రిపుల్ ఐటి నిర్మాణం జరిపిస్తానని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో శంకుస్థాపన చేయిస్తున్నానని ఎన్నో సార్లు కనిగిరి ప్రజలను పత్రికా ప్రకటనలతో నమ్మబలికారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్‌ను కలిసినప్పుడల్లా త్వరలో ట్రిపుల్ ఐటి కి భూమి పూజ అంటూ గొప్పలు చెప్పారు. కానీ కార్యరూపంలో ఆ ఊసే లేదు. బుర్రా హయాంలో ట్రిపుల్ ఐటి రాదని ప్రజలు గ్రహించారు. 2024 ఎన్నికల్లో తనను గెలిపిస్తే 5 ప్రధాన సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందులో ట్రిపుల్ ఐటి ఒకటి. బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటి స్థలాన్ని పరిశుభ్రం చేయించారు. యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ట్రిపుల్ ఐటి నిర్మాణానికి భూమి పూజ చేయిస్తానని కనిగిరి ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ సైతం కనిగిరిలో ట్రిపుల్ ఐటి నిర్మాణ భూమి పూజకు వస్తానని పీసీపల్లి వచ్చిన సందర్భంగా సభా ముఖంగా తెలిపారు. ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులు ట్రిపుల్ ఐటికి మంజూరు చేసింది. అందుకు సంబంధించి టెండర్లు కూడా పిలవడంతో కనిగిరి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెండర్ల ప్రక్రియ ఈ నెల 12తో పూర్తి కానుంది. ఆ తర్వాత మంత్రి లోకేష్‌తో ట్రిపుల్ ఐటికి భూమి పూజ చేయించేందుకు ఎమ్మెల్యే ఉగ్ర ప్రయత్నిస్తున్నారు. పామూరు – కనిగిరి మధ్య ఈ ట్రిపుల్ ఐటి నిర్మాణం జరగనుంది. పామూరు, పీసీపల్లి, కనిగిరి, వెలిగండ్ల మండలాకు సమీపంలో ఉండడంతో పాటు హైవే రోడ్డు పక్కనే ట్రిపుల్ ఐటి నిర్మాణం జరగనుండడంతో విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.25 కోట్లు మంజూరు

టెండర్లు పిలిచిన ప్రభుత్వం

బల్లిపల్లి వద్ద త్వరలో భవన నిర్మాణాలు








శాస్త్రోక్తంగా శ్రీ హరిహర క్షేత్రం









ఆలయం వెంచేసి వున్న సర్వ దేవత లకు విశేష అభిషేకాలు విశేష పూజలు ఆగమ విశారాధ కృష్ణ శర్మ బృందంచే అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులను, శిద్దా పాండురంగారావు దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. హోమాలు, మూల మంత్ర హోమం, కళాన్యాస హోమాలతో శ్రీ హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేద పండితులు కృష్ణ శర్మ ఆధ్వర్యంలో



చతుర్వార సూర్య నమస్కారాలు, మూల విరాట్టులకు ఆలయ ధర్మకర్తలచే కలశ ప్రదక్షిణ, వేద పండితులు శాస్త్రోక్తంగా శ్రీ హరిహర క్షేత్రం మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం నిర్వహించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కరణం బాలరామకృష్ణమూర్తి లు క్షేత్రంలో విశేష పూజలు నిర్వహించారు. శిద్దా సుధీర్ కుమార్ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, కరణం బలరామకృష్ణమూర్తులను



శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, ఎమ్ శివరామ్, టీడీపీ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు, దర్శి, ఒంగోలు, కందుకూరు, మార్కాపురంకు చెందిన ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు.

పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశానుసారం స్థానిక 35వ డివిజన్ నందు బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ జరిగింది. ప్రతినెలా ఒకటో తేదీనే వృద్ధులు కి పెన్షన్ రూ. 4వేలు, వికలాంగుల కి రూ. 6వేలు, పూర్తిగా బెడ్ మీద ఉన్నా వ్యాధి గ్రస్తులకు రూ. 15వేలు రావడంతోటి సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నామని అలాగే మందులకు, తమ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పెన్షన్ లబ్దిదారులు ఆనందం వ్యక్తపరిచారు. అలాగే నారా చంద్రబాబు నాయుడుకి ఈ కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని పెన్షన్ లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ అధ్యక్షులు ఎస్ ఏ టి రాజేష్, కేఎస్ఎస్ సభ్యులు మారెళ్ళ నాగలింగేశ్వరరావు, టిఎన్‌టియుసి నాయకులు నాగేశ్వర్ నాయక్, స్వర్ణ వార్డ్ డిజిటల్ అసిస్టెంట్ సింగమనేని భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, సీఎస్ పురం, ఏప్రిల్ 1)

మండలంలోని కోయిలంపాడు పంచాయతీలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు మాలకొండయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జి వెంకట కొండయ్య, కోయిలంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, సియస్‌పురం గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, టిడిపి సీనియర్ నాయకులు పోకల మాల్యాద్రి, టౌన్ నీటి సంఘం చైర్మన్ దొనపాటి మోహన్‌రెడ్డి, కార్యదర్శి రేనాటి వెంకటేశ్వర్లు, ఆలా తిరుపతయ్య, మండల మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖలీల్, బాల కాశయ్య, నరసయ్య, రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పనితీరు పై సర్వత్ర హర్షం వ్యక్తం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 1)

మండలానికి జల జీవన్ మిషన్ నిధులు భారీగా రూ. 2.73కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రత్యేకంగా కరేడు ఇందిరానగర్, కాలనీకి రూ. 35 లక్షలతో ఇంటింటా మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయటం పట్ల తాము ఎంతో రుణపడి ఉంటామని కాలనీవాసులు చెబుతున్నారు. అదే విధంగా ఆత్మకూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా ప్రారంభోత్సవం చేసిన రూ. 4 లక్షల సిసి రోడ్లు, రూ 4.5 లక్షల గ్రావెల్ రోడ్లు, రూ. 21.8 లక్షల రైతు భరోసా కేంద్రం, బద్దిపూడి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ తరువాత వైసిపి ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఉన్నటు వంటి నాయకులు ఎమ్మెల్యే చేసే మంచి పనులకు, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ ఫదకాలు, అభివృద్ధిని చూసి 50 కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో పసుపు కుటుంబంలో చేరటం జరిగింది. అలుపెరగని నాయకుడిగా ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్న తమ ఎమ్మెల్యేకు మండలం తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా సాంస్కృతి కార్య నిర్వాహక కార్యదర్శి మర్రిబోయిన వెంకయ్య ఓ ప్రకనలో తెలిపారు.

వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి







నేటి నుంచి పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన

యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల పరిధిలో 21 మండలాల్లో 406 పంచాయతీలు ఉన్నాయి. మేజర్ గ్రామ పంచాయతీలకు ఈఓపీఆర్డీలు ఉన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఆయా గ్రామాల పరిధిలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రోడ్ల నిర్వహణ, వీధిలైట్లు తదితర అంశాలను పర్యవేక్షిస్తారు. ఇందుకు సంబంధించిన అధికారుల నియమిస్తూ జాబితాను కూడా సిద్ధం చేశారు.

ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నేటితో సాకారం

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసి మూడుముక్కల ఆట ఆడిందని, రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను గాలికి వదిలేసి, వారిని అనేక ఇబ్బందులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 1631 రోజుల పాటు కఠినమైన నిరాహార దీక్షలు చేస్తూ, అమరావతి నుండి తిరుపతి వరకు రైతులు చేపట్టిన పాదయాత్ర అశేష ప్రజాధారణ పొందిందని, అయినా గత ప్రభుత్వం మొండిగా వ్యవహరించిందని విమర్శించారు. అమరావతి దేవతల రాజధాని అన్నారు. అటువంటి పవిత్రమైన ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా గత ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఇప్పుడు కేంద్రం రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిందని, ప్రతిపక్ష వైసిపి నాయకులు దీని పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పటికైనా వారు తమ వైఖరి మార్చుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితువు పలికారు. లేని పక్షంలో గత ఎన్నికల్లో 154 నుంచి 11 కి పడేసిన రాష్ట్ర ప్రజలు మరింత కిందకి తోసేసే పరిస్థితులు వస్తాయన్నారు. ఈ సమావేశంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పండుగలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి నగదు అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 1)

కందుకూరు పట్టణం 9వ వార్డు ప్రకాశం కాలనీ, రెవెన్యూ కాలనీల్లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. 30 మందికి పైగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, వారికి పింఛన్ నగదు అందించారు. అమ్మా ! ఆరోగ్యం ఎలా ఉంది... ప్రతి నెలా ఒకటవ తేదీన పింఛన్ డబ్బులు ఇస్తున్నారా... పిల్లలు ఏం చేస్తున్నారు... పథకాలు సక్రమంగా అందుతున్నాయా... ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండి... అంటూ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు, దివ్యాంగులు... పింఛన్ డబ్బులు అందుకుంటూ మురిసిపోయారు. కూటమి ప్రభుత్వం పెంచి ఇస్తున్న పింఛన్ డబ్బులతో సంతోషంగా ఉన్నామని, మందులు, ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నామని ఎమ్మెల్యేతో తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చల్లగా ఉండాలని, పెద్ద కుమారుడిలాగా తమ బాగోగులు చూసుకుంటున్నారని సంతోషంగా మాట్లాడారు. తమకు ప్రభుత్వ పథకాలు సక్రమంగానే అందుతున్నాయని... తమ చుట్టుపక్కల కొత్త అభివృద్ధిని చూస్తున్నామని స్థానికులు ఎమ్మెల్యేతో చెప్పారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు బదులిస్తూ... మీ అందరి ఆశీర్వాదాలే తనను ముందుకు నడిపిస్తున్నాయని, ప్రభుత్వ సహకారంతో మరిన్ని మంచి పనులు చేసి, 2029 ఎన్నికల్లో మీ ముంగిటకు వస్తానని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబుగారు వందల కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఆయనకు అందరూ సపోర్టుగా నిలవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, స్థానిక నాయకులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, వార్డు అధ్యక్షులు పర్సు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చదలవాడ ఇమ్మానియేలు, చేవూరి రమేష్, జడ పోతయ్య, వంకాయలపాటి కోటేశ్వరరావు, ఉచ్చులూరి నిరంజన్, పర్సు కోటయ్య, అత్యాల నిరంజన్, గంధం సన్నీ, కంచర్ల గోపి, దామా కోటేశ్వరరావు, అత్తోట మాల్యాద్రి, దూదిపల్లి మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, వడ్డెళ్ళ రవిచంద్ర, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, మాజీ కౌన్సిలర్ కొచ్చర్ల శ్రీను, చుండూరి శ్రీను, జియవుద్దీన్, కోట కిషోర్, మురారిశెట్టి సుధీర్, భవనాసి వెంకటేశ్వర్లు, అత్తింటి శివకృష్ణ, పీలా శ్రీను, పసుపులేటి రమణయ్య, రాయపాటి శ్రీను, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది

రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి






(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 1)

పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం జరుగుమల్లి మండలంలోని చిర్రికూరపాడు గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలసి ఫించన్ నగదును పంపిణీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారభించడం జరిగింది. తొలుత గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పించన్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గ్రామ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో రూ.48 లక్షలతో నిర్మించిన మంచి నీటి ట్యాంక్‌ను ప్రారంభించుకోవడం జరిగింది. గ్రామంలోని గృహాలకు కుళాయిల ద్వారా మంచి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్ టు డోర్ గార్బేజి కలెక్షన్, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయడం స్వచ్ఛత నిర్వహణపై సూచనలు తెలియజేశారు. తదుపరి సుమారు కోటి రూపాయలతో నిర్మించిన సైడు కాలువలు, సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి









5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. 1వ తేదీన ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రెండు వేల రూపాయల పెన్షన్ ను 3 వేల రూపాయలకు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రూ.48 లక్షలతో నిర్మించిన రక్షిత మంచి నీటి ట్యాంక్‌ను జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జల సంరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. జల సంరక్షణలో భాగంగా జిల్లా యంత్రాంగం డిసెంబర్ మాసంలో జిల్లాలోని అన్ని నీటి వనరులను శుభ్రం చేయడం జరిగిందన్నారు. అలాగే, నీటి సంరక్షణకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలోని నీటిసమస్యల పరిష్కారం కోసం ఈ జల సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. డిసెంబర్ నెలలో జిల్లాలోని 1,859 నీటి వనరులను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఆ కార్యక్రమం విజయవంతం కావడంతో ఆ స్ఫూర్తితో ఈ జల సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎటువంటి నీటి సమస్యలు వచ్చినా తక్షణం స్పందించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, అందులో భాగంగా ఈ రోజు పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో ఈ ఒక్క గ్రామంలోనే 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రతి కుటుంబానికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో అత్యధికంగా పెన్షన్స్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇది ప్రజల ప్రభుత్వమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఎస్‌డిసి కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్‌డిఎ పిడి నారాయణ, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమశాఖ డిడి లక్ష్మా నాయక్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు సస్పెన్షన్

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 1)

మండలంలోని సుంకిరెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి గా విధులు నిర్వహిస్తున్న పిగిలి కొండయ్యను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారిణి సివి రేణుక సస్పెండ్ చేశారు. పది రోజుల క్రితం ఉపాధ్యాయుడి పై వచ్చిన ఆరోపణలపై ఉప విద్యాశాఖ అధికారి విచారణ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. ఆ నివేదిక ఆధారంగా బుధవారం ఎస్‌జిటి పిగిలి కొండయ్యను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఉత్తర్వులు జారీ చేశారు.

పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండయ్య





(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 1)

ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని గాంధీనగర్ ప్రాంతంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లు క్రమం తప్పకుండా అందించడం కూటమి ప్రభుత్వ కట్టుబాటని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, విధవలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే పింఛన్లు అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంట్లో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచినట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, కాలువల నిర్మాణం వంటి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు పురోగమిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ధాతృత్వం అభినందనీయం



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఏప్రిల్ 1)

ధాతృత్వంతో ఒకరికి మేలు చేయడమే గాక అందరి ప్రశంసలు పొందవచ్చని నీటి సంఘం అధ్యక్షులు వీరపనేని పెద్దన్న అన్నారు. బుధవారం మండలంలోని గోపవరపువారి పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో దాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మవారిపల్లె డీలర్ వేమూరి తిరుపతయ్య, టీడీపీ నాయకులు తాళ్ళూరి ఎలీషాలు గోపవరపువారిపల్లె అంగన్‌వా డీ కేంద్రానికి 30 కుర్చీలు ఇవ్వడం అభినందనీయమన్నారు. పేద గర్భిణీలు, మహిళలకు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. మరో దళిత నేత గుంటగాని ప్రేమ్ సుందర్ చిన్నారులకు ప్లేట్లు, గ్లాసులు ఇవ్వడం ఆనందదాయకమని అన్నారు. 12 ఏళ్ళుగా ఈ అంగన్‌వాడీ కేంద్రానికి కార్యకర్త లేరన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కార్యకర్త నియామకం చేయించి లబ్ధిదారులకు సక్రమంగా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా కార్యకర్త జి రామలక్ష్మి దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోగడ మాలకొండయ్య, పాలూరి లింగారెడ్డి, జి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు మీరితే జైలు కే

ఎస్ఐ రాజేష్ హెచ్చరిక

రోడ్డు నిబంధనల ఉల్లంఘనదారులపై పోలీసులు ఉక్కుపాదం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 1)

ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారి విషయంలో ఇకపై ఎలాంటి మినహాయింపులు ఉండవని, దొరికితే నేరుగా జైలుకు పంపుతామని ఎస్ఐ రాజేష్ ఘాటుగా హెచ్చరించారు. మార్కాపురం అడ్డరోడ్డులో వాహన తనిఖీల్లో భాగంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. కేవలం జరిమానాతో వదిలిపెట్టే రోజులు పోయాయని,డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే కౌన్సెలింగ్‌తో పాటు నేరుగా రిమాండ్‌కు తరలిస్తాం అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి, లేని పక్షంలో జరిమానాలు తప్పవు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కిట్స్‌లో ఘనంగా నిర్వహించిన 5 రోజుల వర్క్‌షాప్

భవిష్యత్ సాంకేతికత పై పట్టు

నిపుణుల మార్గదర్శకత్వంలో విద్యార్థులకు శిక్షణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 1)

స్థానిక కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏపిఎస్ఎస్‌డిసి సహకారంతో 5 రోజుల పాటు నిర్వహించిన "పైథాన్, ఆండ్రాయిడ్" వర్క్‌షాప్స్ అత్యంత ఉత్సాహంగా బుధవారం ముగిసింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పైథాన్, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌కు విపరీతమైన డిమాండ్ ఉందని, విద్యార్థులు ఈ సాంకేతికతల పై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. కేవలం థియరీ నేర్చుకోవడం కాకుండా, పైథాన్ కోడింగ్ ద్వారా ఆండ్రాయిడ్ యాప్స్ అభివృద్ధి చేసే స్థాయికి విద్యార్థులు ఎదగడానికి ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్, ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ ఏ రంగనాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం లేని ఇంజనీర్లకు మనుగడ కష్టమని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు. హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి పి రామ్మోహన్ మాట్లాడుతూ ఆధునిక యాప్ డెవలప్‌మెంట్‌లో పైథాన్ ఏ విధంగా సహాయపడుతుందో వివరించారు. ఎపిఎస్ఎస్‌డిసి స్పాక్ ఎం రమణారెడ్డి మాట్లాడుతూ ఈ నైపుణ్యాలతో విద్యార్థులు గ్లోబల్ మార్కెట్‌లో అద్భుతమైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఐదు రోజుల శిక్షణలో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా, మొబైల్ టెక్నాలజీపై పూర్తి అవగాహన పెంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కనిగిరి ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 1)

మార్కాపురం జిల్లా తొలి మహిళా కలెక్టర్ ఎం విజయ సునీతను కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కలిశారు.

బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు బుద్ధుడి విగ్రహం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను అభినందించారు. వెనుకబడ్డ కనిగిరి నియోజకవర్గం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్‌ను కోరారు. కనిగిరి నియోజకవర్గ సమస్యల పై కలెక్టర్‌తో చర్చించారు.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతి ఇంటి మెట్టుకు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 1)

తంగిరాలపల్లి పంచాయతీ ఎస్సీ పాలెంలో పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి పెన్షన్దారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీను, ఎర్రగొండపాలెం నియోజకవర్గ రాజ సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు లింగాల అబ్రహం గారు, యూనిట్ ఇన్‌చార్జ్ తోకల ఎల్లయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ణూా లక్ష్మణ్ గారు, కుర్రా శ్రీను, బూత్ కన్వీనర్ లింగాల నాగలక్ష్మయ్య , యలగందుల దానం, నాగరాజు, లింగాల దేవదాసు, లింగాల యోనా, లింగాల నాగయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని పేదలకు సంతోషాన్ని ఇచ్చారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

ఆకివీడు దాడి ఘటనలో రఘురామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండితొలగించాలి

రాముడు పేరుతో దళితుల పై దాడికి తెగబడ్డ రఘురామకృష్ణం రాజుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మద్ధతు తెలపడం హేయం
58 మంది మాలల పై కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)
పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మాల పేటలో రాముని పేరుతో మత పూర్విత దాడి చేసిన రఘురామకృష్ణం రాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండి తొలగించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్రావు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలు అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఆకివీడు లో మాల పేట లోని మాలలు పూజించుకునే పోలీస్ బలగాలతోగుడి స్థానంలో రామాలయం నిర్మించాలని పోలీసు బలగాలతో బిజెపి తెలుగుదేశం జనసేన కార్యకర్తలతో మూకుమ్మడి దాడి చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి అన్నారు. పేద ప్రజలు బ్యాంకులలో దాచుకున్న వేలాది కోట్ల రూపాయలు బినామీ వ్యాపారాల పేరుతో లూటీ చేసిన రఘురామకృష్ణంరాజు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వటం చంద్రబాబు అవినీతి అక్రమార్క వత్తాసు పాలనకు నిదర్శనం అన్నారు. ఇటీవల ఒక వీడియోలో మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఒక ఎస్సీ, ఎస్టీ కేసు కూడా కట్టనివ్వలేదని ఎస్సీ ఎస్టీలకు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ అయిన రఘురామకృష్ణంరాజు మాట్లాడటం ప్రభుత్వం కుట్టిలెత్వం నికి నిదర్శనం అన్నారు. దళితులు పోరాడి సాధించుకున్న భారతదేశం అంతా అమలు అవుతున్న ఎస్సీ ఎస్టీ యాక్టును తన నియోజకవర్గంలో అమలు కాకుండా నియంతల డిప్యూటీ స్పీకర్ ప్రవర్తించటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. కుట్ర పూర్వకంగా డిప్యూటీ స్పీకర్ హోదాలో మాలపల్లిలోకి. పోలీసు బలగాలతో తమ కార్యకర్తలతో వెళ్లి గొంతేలమ్మ గుడిని తొలగించి రాముడి గుడి కడతామని రణరంగం చేసిన రఘురామకృష్ణం రాజును మత విద్వేషాల నిరోధక చట్టం కింద అరెస్టు చేయాలన్నారు. జగన్ సంక్షేమ పాలనకు భయపడి కోటమి ప్రభుత్వానికి ఓటు వేసిన మాలలకు కూటమి ప్రభుత్వం కక్ష కట్టి సనాతన ద్రోహం చేస్తుందన్నారు. మొగుడ్ని కొట్టి మగసాలకు ఎక్కినట్టు మాలపల్లిలోకి అక్రమంగా వెళ్లి మాలలపై దాడి చేసి న రఘురామకృష్ణం రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ఆదేశాలతో 58 మంది మాలలపై అత్యాయత్నం లాంటి అక్రమ నాన్ బైబుల్ కేసులు పెట్టి అరెస్టు చేయించటం కూటమి ప్రభుత్వ సామాజిక న్యాయపాలనకు దర్పణం అన్నారు. ఆకువీడు మాలల ఆత్మగౌరవ



ప్రతిఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంపై జరిగిన దాడి అని సనాతన చేగువేరా పవన్ కళ్యాణ్ హిందూ ధర్మ రక్షకులు పై జరిగిన దాడిగా మాట్లాడటం వారికి మాలలపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. ప్రజలు ప్రయాణిస్తున్న రైళ్లను తగులబెట్టిన " కాపులను" కాపాడటానికి ప్రభుత్వ పరంగా ప్రభుత్వ ప్రత్యేక జీవోలు ఇచ్చి కేసులు తీసివేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రఘురామకృష్ణం రాజు కనుసన్నల్లో మాలలపై అక్రమ కేసులు పెట్టి 58 మందిని జైల్లోకి పంపించటం చంద్రబాబు చారిత్రక తప్పిదమన్నారు. రఘురామకృష్ణ రాజును పోలీస్ కస్టడీ టార్చర్కు కారకుడని మాల కులానికి చెందిన సీనియర్ ఐపీఎస్ పివి సునీల్ కుమారును డీజీపీ కాకుండా రిటైర్మెంట్ వరకు సస్పెండ్ చేయటం చంద్రబాబు కు మాల అధికారుల పై ఉన్న వ్యతిరేకతకు పరాకాష్టమన్నారు. కులమత విద్వేషాలను రెచ్చగొడుతున్న రఘురామకృష్ణంరాజు లాంటి బ్యాంకులను లూ టి చేసిన డ్యూటీ చేసిన మోసగాడిని డిప్యూటీ స్పీకర్ పదవి నుండి వెంటనే తొలగించాలని, ఆకువీడు 58 మంది మాలలపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయించాలని ప్రభుత్వాన్ని నేలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి వివిధ

జలజీవన్ మిషన్ పనులను పరిశీలించిన కలెక్టర్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 1)
మార్కాపురం మండలం గొట్టిపడియ వద్ద రూ.1290 కోట్లతో జరుగుతున్న జల జీవన్ మిషన్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పరిశీలించారు. జిల్లాలో తాగునీటి పరిష్కారం కోసం చేపట్టిన ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు చేస్తున్న విధానం, ఇంతవరకు పూర్తయిన పనులు, చేయాల్సిన వాటిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు ఆలస్యం చేయవద్దని అధికారులకు హుకుం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఆర్డబ్లూఎస్ ఈఈ సురేష్ బాబు, ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 1)
చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. వేటపాలెం మండలం దేశాయిపేటలో చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పత్రాలను ఆయన పంపిణీ చేశారు. హ్యాండ్లూమ్కు 200 యూనిట్లు, పవర్లూమ్కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ కార్మికులపై భారం తగ్గిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా చేనేత కుటుంబాలకు ఈ పథకం ద్వారా ఏటా సుమారు ?150 కోట్ల ఆర్థిక ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. చీరాల నియోజకవర్గంలో 4,404 మంది నేతన్నలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. ఒక్కో చేనేత కుటుంబానికి సంవత్సరానికి ?8,640, పవర్లూమ్ యూనిట్లకు ?21,600 వరకు ఆదా అవుతుందని వివరించారు.చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పింఛన్ పెంపు, యంత్రాలపై రాయితీలు, ముడి సరుకుల సబ్సిడీ, క్లస్టర్ అభివృద్ధి వంటి పలు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే మాలకొండయ్య తెలిపారు.

దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
ఎస్ఐ సత్యనారాయణ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 1)
మండలంలోని కె అగ్రహారం గ్రామంలో బుధవారం ఎస్ఐ సత్యనారాయణ వేసవకాలంలో దొంగతనాలు గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటి ముందు సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి, అవి పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలి. స్మార్ట్ అలారమ్లు అమర్చుకోవడం వల్ల అనుమానాస్పద కదలికలను గుర్తించవచ్చు అని తెలిపారు. వేసవిలో ఆరుబయట, డాబాల మీద నిద్రించేటప్పుడు తలుపులు సరిగ్గా వేసుకున్నారో లేదో చూసుకోవాలి. పగటిపూట ఇళ్లు ఖాళీగా ఉంటే తాళాలు బలంగా చేయాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉరి
ఏప్రిల్ 1న 'నల్ల దినం'గా పాటించిన కార్మిక సంఘాలు
4 లేబర్ కోడ్లు రద్దుచేయాలి
29 కార్మిక చట్టాలు అమలు చెయ్యాలి
కార్మిక సంఘాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 1)
రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా విడుదల చేసిన కొత్త నిబంధనలు (జీవో) కార్మికుల పొట్ట కొట్టేలా ఉన్నాయని విమర్శిస్తూ, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం కంభం మండలంలో కార్మికులు 'బ్లాక్ డే' (నల్ల దినం) పాటించారు. కార్మికులు తమ పని ప్రదేశాల్లోనే నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి మాట్లాడుతూ, గతంలో అమల్లో ఉన్న కీలక సంక్షేమ పథకాలను కొత్త జీవోలో తొలగించడం దారుణమని మండిపడ్డారు.నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని,29 కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించినా లేదా వికలాంగులైనా బోర్డు నుండి అందే ఆర్థిక సాయాన్ని నిలిపివేయడం శోచనీయమని, కార్మికుల భార్యలు లేదా మహిళా కార్మికులకు అందే కాన్పు ఖర్చుల నిధులపై కోత విధించడం అన్యాయం. అలాగే వయసు మళ్ళి పనిచేయలేని స్థితిలో ఉన్న కార్మికులకు ఇచ్చే పింఛన్లను తొలగించడం వారి జీవనాధారాన్ని దెబ్బతీయడమే. ప్రభుత్వం తక్షణమే స్పందించి, కార్మికుల ప్రయోజనాలను కాపాడే విధంగా పాత పథకాలను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో తమ నిరసనను తెలియజేశారు.



విద్యుత్ షాక్తో యువకుడు మృతి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 1)
శంఖవరప్పాడు గ్రామ పరిధిలో బుధవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొమ్మలపాటి గోపీనాథ్ (28) పొలానికి గడ్డి కోయడానికి వెళ్లి, తిరిగి బైక్పై వస్తుండగా ప్రమాదం జరిగింది. ఒక విద్యుత్ స్తంభం నుంచి మరొక స్తంభానికి ఉన్న విద్యుత్ వైరు జారి రోడ్డుపై పడిపోవడంతో, అది గమనించకుండా వెళ్లిన గోపీనాథ్ బైక్కు తగిలింది. దీంతో అతడు తీవ్ర విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను నిలిపివేయించి, ఘటన స్థలానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తేదీనే లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తున్నాం
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 1)
ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటో తేదీనే లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తున్నామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డులో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నేరుగా పెన్షన్ నగదు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్నామని, చిన్న మాటకు కట్టుబడి రూ.4వేలు పెన్షన్ ప్రతి నెల ఒకటో తేదీనే నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. కానీ గత వైసిపి ప్రభుత్వం రూ.3000 రూపాయలు పెన్షన్ రాజశేఖర్రెడ్డి పుట్టినరోజు కానుకగా అందిస్తామని చెప్పి మాట తప్పి మడమ తిప్పి సంవత్సరానికి రూ.250 రూపాయల చొప్పున పెంచి మూడు వేల రూపాయల పెన్షన్ అందించడానికి నాలుగన్నర సంవత్సరాల కాలం వెళ్ళబుచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వం 9.75 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజల పై వేశారాన్నారు. కానీ వాటిలో సంక్షేమాలకు ఖర్చు చేసింది రూ.2.70 లక్షల కోట్లు మాత్రమేనని, మిగతా డబ్బు ఎక్కడికి పోయింది అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రన్ని గత వైసిపి పాలకులు అప్పుల కుప్పగా మార్చారన్నారు. అయినా తమ తెలివితేటలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



తెలుగువారి ఆత్మగౌరవానికి చరిత్రాత్మక ఘట్టం

అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం
ఈ విజయం ప్రతి ఒక్కరికి అంకితం
ప్రధాని మోదీ దూరదృష్టి, సీఎం చంద్రబాబు పట్టుదలతోనే
అమరావతి చట్టబద్ధత సాధ్యం
ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా,
సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 1)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలుగువారి ఆత్మగౌరవానికి చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ నిర్ణయం కేవలం పరిపాలనా చర్య మాత్రమే కాకుండా ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి లభించిన చారిత్రాత్మక న్యాయమని ఆయన పేర్కొన్నారు.అమరావతి రాజధాని నిర్మాణం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని, రైతుల త్యాగాలు, ప్రజల ఆశలు, యువత భవిష్యత్తు ఇప్పుడు వాస్తవ రూపం దాల్చే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మద్దతు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ కృషి వల్లే అమరావతి చట్టబద్ధత సాధ్యమైందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. వారికి రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 2015లో భూ సమీకరణ పథకం ద్వారా 28 వేలకుపైగా రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలకు పైగా భూమిని ఇచ్చి ప్రపంచంలోనే అరుదైన ప్రజా ఉద్యమానికి నాంది పలికారని ఆయన గుర్తు చేశారు. భూమి రైతుకు ఆస్తి మాత్రమే కాక భావోద్వేగమని, అయినప్పటికీ రాష్ట్ర భవిష్యత్తు కోసం వారు చేసిన త్యాగం అపూర్వమని కొనియాడారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో గత ఐదేళ్లలో అమరావతి అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిందని, పెట్టుబడులు తగ్గడం, నిర్మాణాలు ఆగిపోవడం, రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని ఆయన విమర్శించారు. అయినప్పటికీ 1600 రోజులకు పైగా సాగిన రైతుల నిరసన పోరాటం అమరావతిపై ఉన్న ప్రజల నమ్మకాన్ని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి అభివృద్ధి తిరిగి పట్టాలెక్కిందని, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిపాలనా భవనాల నిర్మాణం, జాతీయ స్థాయి సంస్థల ఏర్పాటుతో రాజధాని నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. దీనివల్ల వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తుండగా, యువతకు భవిష్యత్తులో లక్షలాది ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయని తెలిపారు. అమరావతిని ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయని, ఒకే రాజధాని -- సమగ్ర అభివృద్ధి అనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అమరావతి అభివృద్ధి చెందితేనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు, అవకాశాలు చేరుతాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.అమరావతి శాశ్వత రాజధానిగా నిలవడం ద్వారా రాష్ట్ర చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని, గతంలో ఉన్న అనిశ్చితి, అనుమానాలకు ఇప్పుడు ముగింపు పలుకుతూ రాష్ట్రం అందమైన భవిష్యత్తు వైపు అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.

నిరాశ్రయులకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆర్డివో చంద్రమోహన్, డిఆర్‌డిఎ పి డి రాజ్యలక్ష్మి





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 1)
ఫిబ్రవరి మాసంలో వృద్ధాప్యంలో కూడా వీడని అన్న చెల్లెల అనుబంధం. అనేటువంటి కథనం సోషల్ మీడియా ద్వారా మన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లడంతో వారు చేసినటువంటి ట్వీట్ట్ ద్వారా కలెక్టర్ జిల్లా యంత్రాంగం స్పందించి గోపవరం మండలం పిపి కుంట గ్రామంలోని ఇద్దరు నిరాశ్రయులను ఆర్డిఓ చంద్రమోహన్, డిఆర్‌డిఏ పిడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో లక్ష్మీ కొండయ్య, ఆయన సోదరి పొంతగిరి లక్ష్మీనారాయణమ్మగా గుర్తించారు. బద్వేల్ పట్టణంలోని మెప్మా మరియు బద్వేల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నైట్ షెల్టర్, ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహానికి తరలించి, వారికి అవసరమైనటువంటి వసతులను ఏర్పాటు చేసి, డాక్టర్ల ద్వారా వైద్యం అందించడం జరిగింది. అధికారులు స్వయంగా వారి చేతుల మీదుగా వారికి కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు. ఆర్డీవో డిఆర్‌డిఎ పిడి రాజ్యలక్ష్మి ఆదేశాలతో వారిని నిరాశ్రయుల వసతి గృహంలో చేర్పించుకొని, వారికి అవసరమైనటువంటి వైద్యము, వసతి, ఆహారాన్ని, ఈ రెండు నెలలపాటు అందించడం జరిగింది. అధికారుల సహకారంతో, వారికి అవసరమైన రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, మంజూరు చేశారు. నేడు మార్చి ఒకటో తారీకు ఉదయం, పెన్షన్ వారికి ఇవ్వడంతో ఆనంద నిలయంలోని వృద్ధులు అందరు కూడా తమ యొక్క ఆనందాన్ని సంతోషాన్ని, తెలియపరుస్తూ, వచ్చినటువంటి అధికారులకు కృతజ్ఞతలతో చిరు సన్మానం చేయడం జరిగింది. ఆనంద నిలయం నిర్వాహకులు పిడతల రవికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపవరం మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జిల్లా స్థాయి పోటీ పరీక్షలు



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 1)
పవన్ అకాడమీ హ్యాండ్ రైటింగ్ ప్రోగ్రామ్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీ పరీక్షలను నిర్వహించడం జరిగినది. శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, నెల్లూరు రోడ్, బద్వేల్ లో వుండే పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు చాలామంది పాల్గొన్నారు. ఆ పరీక్షలలో ప్రథమ , ద్వితీయ మరియు తృతీయ స్థానాన్ని చాలామంది విద్యార్థులు కైవసం చేసుకోవడం జరిగినది. ఈ ప్రతిభను గుర్తించిన పాఠశాల గౌరవ సలహాదారుడు రామ్మోహన్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కాక సుబ్రమణ్యం యాదవ్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల విద్యార్థులు చదువులలోనైను, మిగతా ఏ పోటీ పరీక్షలలోనైన జిల్లా స్థాయిలో ర్యాంకులు పొందుతున్నందుకు అభినందించారు. ఇదే విధంగా మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను పొంది దేశ ఔన్నత్యానికి, సేవకు పాటుపడాలని తెలియజేశారు.

కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం

వైస్ ప్రెసిడెంట్ గా సింగసాని రవీంద్రనాథ్



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఏప్రిల్ 1)
కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్గా ఇటీవల ఎన్నికైన సింగసాని రవీంద్రనాథ్ కు బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి చెల్లుబోయిన గంగన్న యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ గంజికుంట పుల్లయ్య గౌరవ సలహాదారులు గడి పుల్లం రాజు, ఎస్ ధనుంజయరావు, ఉపాధ్యక్షులు చెప్పలి వెంకటేశ్వర్లు, కాడి ఆనందరావు, అన్నపురెడ్డి లక్ష్మిరెడ్డి, సి వి ప్రసాద్, రామ సుబ్బయ్య, ఎస్ సుందర రాణి, వాకమల్ల రాఘవరెడ్డి, ముల్లపాటి పిచ్చయ్య, సంయుక్త కార్యదర్శి తోట చెన్నారాయుడు, వాకా రామయ్య, హేమలత, ఉప కోశాధికారి కొప్పు శ్రీరాములుతో పాటు పలువురు ఆధ్వర్యంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ సింగసాని రవీంద్రనాథ్‌ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, గంగన్న మాట్లాడుతూ సింగసాని రవీంద్రనాథ్ పెన్షనర్స్ సంఘంలో ఉంటూ కడప జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్గా నియమితులు కావడం సంతోషకరమన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై నిరంతరాయంగా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని అనంతరం వారి సేవలను పలువురు కొనియాడారు. అనంతరం జిల్లా పెన్షనర్స్ సంఘం వైస్ ప్రెసిడెంట్ సంగసాని రవీంద్రనాథ్ మాట్లాడుతూ పెన్షనర్స్ సంఘం సభ్యులు అందరి సమిష్టి కృషితో తనను జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియమించడం సంతోషకరమన్నారు. పెన్షనర్స్ సమస్యల పట్ల ఎప్పటికీ అందుబాటులో ఉంటూ శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానన్నారు. తనను కార్యాలయానికి ఆహ్వానించి ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. మీ ప్రేమ ఆప్యాయత తమ పై ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు. అనంతరం వార్త జర్నలిస్ట్ వల్లంకొండు వెంకటరమణ సింగసాని రవీంద్రనాథ్ వారి సేవలను అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి పదవులు మరెన్నో అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.





బాలల రక్షణ సంరక్షణ కార్యక్రమంలో జేసీ కల్పనాకుమారి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)
బాలల రక్షణ, సంరక్షణ కార్యక్రమంలో భాగంగా కొత్తపట్నం మండలంలోని పల్లెపాలెం గ్రామంలో ప్రేమానంద బాలుర హోంను ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బాలురందరితో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. హోమ్‌లో ఉన్న అవకాశాలను పరిశీలించి తగిన సూచనలు జారీ చేశారు. హోమ్ లో ఉన్న బాల బాలికలకు తప్పనిసరిగా బాలల సంక్షేమ కమిటీ ద్వారా ఆర్డర్స్ ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా స్వేచ్ఛగా విద్యను అభ్యసించే అవకాశాన్ని కలిగి ఉండాలని తెలియచేశారు. హోమ్ డైరెక్టర్ ఫాదర్ మణి, ఫాదర్ విన్సెంట్ వారు అందించే సేవలను వివరించారు. బాలల కోసం మరిన్ని సహాయక కార్యక్రమాలు చేయాలని తెలియజేస్తూ, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కేఎం రాజా, పిడిసి, బాలల సంరక్షణ విభాగం జిల్లా న్యాయ, పర్యవేక్షణ అధికారి రత్న ప్రసాద్, పి సిద్ధిక్, డిపిఏ పాల్గొన్నారు.

లోక్ సభలో అమరావతి రాజధాని బిల్లు ఆమోదం

ఐదు కోట్ల ఆంధ్రుల విజయం
ప్రతి తెలుగువాడి గుండె చప్పుడు 'అమరావతి'
ప్రజా రాజధానిగా 'అమరావతి' చరిత్రలో నిలిచిపోతుంది
దేవుళ్ళు పాలించిన అమరావతికి
చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో న్యాయం చేశారు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 1)
ఈ బిల్లుతో రాజధాని 'అమరావతి'ని ఎవరూ ఒక్క అంగుళం కూడా కదపలేరని, ఇకపై పులివెందుల ఎమ్మెల్యే అమరావతితో మూడు ముక్కలాట ఆడలేరు అని, పులివెందుల ఎమ్మెల్యే ఇక పై రాజధాని అంశం పై ఊసరవెల్లిలా రంగులు మార్చలేరని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విడిపోయినప్పుడు రాష్ట్రం నడిబొడ్డున ఉన్న రాష్ట్ర రాజధాని అమరావతికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి మద్దతు తెలియజేసి, రాజధానికి 30 వేల ఎకరాలు తగ్గకుండా ఉండాలని తెలిపిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వెల్లడించారు. 2019లో ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానులు పేరుతో ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని వెల్లడించారు. మూడు రాజధానులు అని చెప్పి ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జాతీయ ఖోఖో మహిళల పోటీలలో పాల్గొన్న ఆంధ్రకేసరి యూనివర్సిటీ విద్యార్థినీలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)
ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ కాలేజీ కోకో మహిళల టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. ఈ పోటీల్లో ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలోని వివిధ కాలేజీలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు ఆదేశాల మేరకు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి హాజరై, క్రీడలు ప్రారంభం చేసి క్రీడాకారులను అభినందించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ అడపాల వెంకటేశ్వర్లు, కోచ్ సుదర్శన్, సెలక్షన్ కమిటీ, ఇతర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. టోర్నమెంట్ అనంతరం ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి టీం శంకరమ్మ, వీ హేనామైటీ, జాహ్నవి, హిమజ, జయంతి, త్రిపుర శ్రీ, వైష్ణవి, పల్లవి, త్రిష, పూజిత, కే సునీత, నవ్యశ్రీ, నికిత, మానస, శుభ రత్నం, ఆల్ ఇండియా యూనివర్సిటీ స్థాయి పోటీలకు పంపించేందుకు నిర్ణయించారు. ఈ జాతీయ స్థాయి పోటీలు 2026 ఏప్రిల్ 1న కర్ణాటక రాష్ట్రంలో నిర్వహించబడనున్నాయి.





షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

అమరావతికి చట్టబద్ధతతో చరిత్రాత్మక విజయం

రైతుల త్యాగానికి న్యాయం, రాష్ట్రానికి నూతన దిశ
అమరావతి ఒక్కటే రాజధాని
పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర భవిష్యత్తుకు దృఢమైన పునాది
రైతుల 1631 రోజుల పోరాటానికి ఘన విజయం
అమరావతి చట్టబద్ధతతో ఆత్మగౌరవానికి న్యాయం
అమరావతి నిర్ణయం చారిత్రాత్మకం
అభివృద్ధి, స్థిరత్వానికి కూటమి ప్రభుత్వ స్పష్టమైన సందేశం
ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 1)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించడం ఒక మహత్తర చారిత్రాత్మక నిర్ణయమని ప్రభుత్వ చీఫ్ విప్ జి వి ఆంజనేయులు తెలిపారు. ఈ నిర్ణయం కేవలం పరిపాలనా పరమైనది మాత్రమే కాకుండా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, ముఖ్యంగా రైతుల త్యాగానికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి దృఢమైన మద్దతు అందించిన ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజల సంకల్పానికి ప్రతినిధిగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి జి.వి. ఆంజనేయులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి ఒక రాజధాని నగరం మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతి, చరిత్ర, నాగరికతకు ప్రతీకగా నిలిచే మహానగరంగా రూపుదిద్దుకుంటుందని ఆయన అన్నారు. 29 గ్రామాలకు చెందిన రైతులు స్వచ్ఛందంగా వేల ఎకరాల భూమిని సమర్పించడం ప్రపంచంలోనే అరుదైన ఉదాహరణగా నిలిచిందని కొనియాడారు. రైతుల త్యాగం, మహిళల దీక్ష, ప్రజల నమ్మకం, ఈ మూడు అమరావతి నిర్మాణానికి అజేయమైన పునాదులుగా నిలిచాయని ఆయన వివరించారు.గతంలో స్వార్థ రాజకీయాల కోసం రాజధాని అంశాన్ని వివాదాస్పదం చేసి రాష్ట్ర అభివృద్ధిని తీవ్రంగా దెబ్బతీశారని ఆయన విమర్శించారు. రైతుల ఆవేదనను పట్టించుకోకపోవడం, ప్రజా ఉద్యమాలను అణచివేయడం వంటి చర్యలు చరిత్రలో మచ్చలుగా మిగిలాయని అన్నారు. 1631 రోజుల పాటు సాగిన రైతుల పోరాటం ఒక సాధారణ ఉద్యమం కాదు, అది ఆత్మగౌరవం కోసం జరిగిన చరిత్రాత్మక సమరం అని అభివర్ణించారు. రాజధాని నిర్మాణం తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన అత్యంత కీలక బాధ్యత అని జి.వి. ఆంజనేయులు పేర్కొన్నారు. అమరావతి త్వరలోనే రాష్ట్ర ఆర్థిక



వ్యవస్థకు ప్రధాన కేంద్రంగా మారబోతోందని, వేల కోట్ల రూపాయలతో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు వేగంగా అమలు అవుతున్నాయని తెలిపారు.పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గెలుచుకోవాలంటే స్పష్టమైన విధానాలు, స్థిరమైన పాలన అవసరమని, ఆ లక్షణాలన్నీ అమరావతి ద్వారా ప్రతిఫలిస్తాయని అన్నారు. ఈ మహత్తర యజ్ఞానికి కేంద్రం, రాష్ట్రం కలసి ముందుకు సాగుతున్నాయని, ముఖ్యంగా ప్రధాని మోదీ ప్రోత్సాహం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిబద్ధత అమరావతి అభివృద్ధికి బలమైన ఆధారాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. అలాగే యువనేత నారా లోకేష్ కృషిని ప్రశంసించారు. అమరావతి నిర్మాణం రైతుల త్యాగానికి సముచిత గౌరవం మాత్రమే కాకుండా, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి చిరస్థాయిగా నిలిచే చిహ్నమని ఆయన పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినట్లే, ఇప్పుడు రైతుల త్యాగంతో మహా రాజధాని రూపుదిద్దుకుంటోందని ఆయన గర్వంగా చెప్పారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా, తిరిగి ఎదగగల శక్తి తెలుగు ప్రజలకు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా అమరావతికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతుందని, ఇది ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దృఢమైన మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

నియోజకవర్గస్థాయి అధికారులతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీక్ష

హాజరైన సబ్ కలెక్టర్ హిమవంశీ, పలుశాఖల అధికారులు
అధికారులు బాధ్యతతో పనిచేయాలి
కొంతమంది నిర్లక్ష్యంవల్ల పనులు ముందుకు సాగడం లేదు
సమస్య తెలుసుకుని వెంటనే స్పందించడం
వీలైనంత త్వరగా పరిష్కరించడం... ఇవే ముఖ్యం
ప్రజలు అవసరాలను గుర్తించి వెంటనే నివేదికలు తయారు చేయండి
నిధులను సక్రమంగా వినియోగించే బాధ్యత మీదే
ఇకనుంచి ప్రతినెలా శాఖల వారీగా సమీక్ష చేస్తా



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 1)

కందుకూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అధికారులతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆయనతోపాటు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడ్జెట్‌లో శాఖల వారీగా కేటాయించిన నిధులు, పెండింగ్ పనులు, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం, అధికారుల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్ష చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కొన్నిచోట్ల రోగులకు కనీస వసతులు లేవు. తాగునీరు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఖర్చు చేయకుండా అలాగే బ్యాంకుల్లో ఉంచుకుంటే ఉపయోగం ఏముంది . ఒక్కోచోట కాలం చెందిన మందులను తగలబెడుతున్నారు. గడువు తీరక ముందే, వాటిని ఉపయోగించుకోవాలన్న కనీస ఆలోచన చేయకపోతే ఎలా ? ఆరోగ్యశాఖ అధికారుల తీరు ఇకనైనా మారాలి. ఉలవపాడు, గుడ్లూరు లాంటి పంచాయతీల్లో పారిశుద్ధ్యం దారుణంగా ఉంది. రోడ్ల వెంబడే గుట్టలుగుట్టలుగా చెత్త కనిపిస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా అధికారుల్లో మార్పులేదు. చివరికి మెమోలు ఇచ్చినా లైట్ తీసుకుంటున్నారు. ఇలా అయితే ఎలా ? నిధులు అందుబాటులో ఉన్నప్పుడు ఖర్చు చేయటానికి మీకేం ఇబ్బంది. చివరిసారిగా అవకాశం ఇస్తున్నాను. ఇకనైనా సక్రమంగా పనిచేయకపోతే చర్యలు తప్పవు. గ్రామాల మధ్య, పొలాలకు వెళ్లే రోడ్లు చిల్లచెట్లతో మూసుకుపోయి ఉన్నాయి. స్మశానాల్లో పరిస్థితి మరీ ఇబ్బందికరం. ఈ మధ్యకాలంలో నేను చెప్పకుండా, ఒక్కచోటైనా జంగిల్ క్లియరెన్స్ చేయించారా? ప్రజల బాధలు మీకెందుకు కనిపించవు ? పదేపదే చెబుతున్నా.. కొందరు నిర్లక్ష్యంగానే ఉన్నారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలు ఇలాంటి సమస్యలపై అడుగుతున్నారు. ఇప్పటికైనా మత్తువదిలి పనులు మొదలు పెట్టండి. పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలపై ఇప్పటినుంచే దృష్టి పెట్టాలి. పాఠశాలలు తెరిచే జూన్ 12 లోగా పనులు పూర్తి చేయండి. పాఠశాలలు, హాస్టల్స్ లో మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి ఒక్క చిన్న ఫిర్యాదు కూడా రాకూడదు. దేవాదాయశాఖ అధికారుల వ్యవహార శైలి కోపం తెప్పిస్తోంది. కొత్త ఆలయాల నిర్మాణానికి సంబంధించి, ఆయా గ్రామాల ప్రజలు సిజిఎఫ్ రూపంలో ఇచ్చిన రూ.35 లక్షలు ఏడాది నుంచి బ్యాంకుల్లోనే ఉన్నాయి. కానీ అధికారులు సకాలంలో ప్రతిపాదనలు పంపకపోవడం వల్ల... 4 కోట్ల రూపాయల నిధులు రాలేదు. ఆ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఫోన్ చేసినా ఇక్కడ వారు స్పందించలేదు. రెవిన్యూ శాఖపై ఫిర్యాదు అందని రోజు లేదు. ప్రతి మండలంలో ఇలాగే ఉంది. నియోజవర్గ స్థాయిలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. తమ దగ్గరకు వచ్చిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే



స్పందించాలి. వీలైనంత త్వరగా వాటికి పరిష్కారం చూపాలి. రైతుల్లో ఆగ్రహం పెరగకముందే రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వాటిపై తక్షణం నివేదికలు తయారు చేయండి. పెండింగ్ సమస్యలను గుర్తించి త్వరగా పరిష్కరించండి. నిధులను సక్రమంగా వినియోగించండి. ఇకనుంచి ప్రతి నెలా శాఖల వారిగా సమీక్ష నిర్వహిస్తాను. నియోజకవర్గ ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత నాపై ఉంది. పదేపదే వారిని ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవద్దు. మీరు సక్రమంగా పనిచేసి, వాస్తవ పరిస్థితులపై నాకు నివేదికలు తయారు చేసి ఇస్తే ఉన్నతాధికారులు, మంత్రులతో మాట్లాడి అవసరమైన నిధులు సాధిస్తాను. ఇంకా పెద్ద సమస్యలైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాను. అధికారులందరూ బాధ్యతతో, సమన్వయంతో పనిచేసి కందుకూరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అధికారులకు సూచించారు.

నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లలో రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరం నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కొత్తపట్నం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమై పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీల పురోగతి, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, 22ఏ కేసులు, జీరో ఖాతాలు, రీ సర్వే, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్ తదితర అంశాలపై అంశాల వారీగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో రెవెన్యూ సమస్యలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరం నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, డిజిటలైజేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డ్స్‌ను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను త్వరగ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కొత్తపట్నం తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద బిటిఏ నిరసన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక అంశాలపై దృష్టి సారించాలని ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని 12వ పిఆర్సి కమిషన్ నియమించి 30 శాతం ఇంటీరియం రిలీఫ్ వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కళ్ళగుంట మోహన్ రావు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ లు వెంటనే మంజూరు చేయాలని ఎయిడెడ్ ఉపాధ్యాయులను ఈ హెచ్ఎస్ పరిధిలోకి తీసుకురావాలని హై స్కూల్ ప్లస్లో ఖాళీలన్నీ భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర దేవసహాయం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 342 ప్రకారం స్టడీ లీవ్ జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలోనే మంజూరు చేయాలని రాష్ట్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతుల్లో మెరిట్ కం రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని, డీఎస్సీలో అన్యాయం జరిగిన అభ్యర్థులకు వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పారాబత్తిన జాలరామయ్య, మహిళా కార్యదర్శి ఏల్చూరి భాగ్యం, రాష్ట్ర నాయకులు మద్దిరాల శరత్ చంద్రబాబు, జగన్నాథం ప్రసాదరావు, ఏల్చూరి మాధవరావు, ఎద్దు శ్రీనివాసులు, చలంచర్ల బ్రహ్మయ్య, కందుకూరు డివిజన్ అధ్యక్షులు మండూరి రమణయ్య, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు నూక తోటి కుమార్ స్వామి, జిల్లా నాయకులు పల్లె కృష్ణమూర్తి, పి .తిరుపతి స్వామి, కొండమూరి కొండల రాయుడు, సీనియర్ నాయకులు శిఖ చంద్రశేఖర రావు, చిటితోటి రామకృష్ణారావు, మహిళా కార్యదర్శిలు మిడసల కళ్యాణి, బోరుగడ్డ అంజమ్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాలనుంచి నాయకులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

డ్రగ్స్, గంజాయి రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత ముందుకురావాలి

ఏప్రిల్ 6వ తేదీ నుండి జరిగే జన చైతన్య జీపు యాత్రను జయప్రదం చేయాలి
రౌండ్ టేబుల్ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

యాంటీ డ్రగ్స్ ఫోరం ఆధ్వర్యంలో ఒంగోలు లోని భవన్ వద్ద డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే.వి. పిచ్చయ్య అధ్యక్షత రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా తమ వల విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతే దేశ భవిష్యత్తు అయినప్పటికీ, వ్యసనాలకు బానిసలుగా మారుతున్న పరిస్థితి సమాజానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తోందని తెలిపారు. గంజాయి సమస్యను వ్యక్తిగత సమస్యగా కాకుండా ఒక పెద్ద సామాజిక సమస్యగా గుర్తించి సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ కుమార్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజశేఖర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జయప్రకాష్, ఐద్వా నగర కార్యదర్శి ఆదిలక్ష్మి, ఆవాజ్ నగర కార్యదర్శి పటాన్ కరిముల్లా ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి. కొండారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరస్వామి, నగర అభివృద్ధి కమిటీ నాయకులు భగత్ సింగ్ రాజు, జిల్లా కార్యదర్శి బి రఘురాం తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం డ్రగ్స్ వ్యసనం విద్యార్థులు, యువతలో పెరుగుతున్నందున ఇది అత్యంత ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. చదువుకునే వయస్సులోనే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులు ఆరోగ్యపరంగా, మానసికంగా, సామాజికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఆందోళనకర విషయం ఏమిటంటే, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు ఇప్పుడు చాక్లెట్లు, బిస్కెట్లు వంటి ఆహార పదార్థాల రూపంలో కూడా విద్యాసంస్థల పరిసరాలకు



చేరుతున్నాయని పేర్కొన్నారు. ఇది చిన్నారులు, యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారిందని హెచ్చరించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ సమస్యను కేవలం పోలీస్ చర్యలతో మాత్రమే పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని, సమాజంలోని అన్ని వర్గాలు, విద్యార్థులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కార్మిక సంఘాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మేధావులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ కమిటీ నాయకులు వినోద్ మాట్లాడుతూ, జన చైతన్య జీపు యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు. అద్దంకి నుండి ప్రారంభమయ్యే ఈ యాత్ర దర్శి, చీమకుర్తి, సంతనూతలపాడు, కొండేపి, కందుకూరు, ఉలవపాడు, సింగరాయకొండ, కొత్తపట్నం మార్గంగా ఒంగోలు చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్రలో ప్రతి ప్రాంతంలో ప్రజలతో, ముఖ్యంగా విద్యార్థులు, యువతతో ప్రత్యక్షంగా సమావేశాలు నిర్వహించి మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. విద్యాసంస్థల పరిసరాలను డ్రగ్స్ రహిత ప్రాంతాలుగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రతి ప్రాంతంలో యాంటీ డ్రగ్స్ ఫోరంలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఒంగోలు పట్టణంలో 9వ తేదీన ర్యాలీ నిర్వహించి ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ యాత్ర ద్వారా సమాజంలో విస్తృతమైన చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని అన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒక విద్యార్థి వ్యసనానికి గురైతే అది ఒక్క కుటుంబానికే కాదు, సమాజానికే నష్టం అని స్పష్టం చేశారు. అందుకే ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని, డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అధికారులకు సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై అప్రమత్తంగా ఉండాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఐద్వా మహిళా సంఘం ఒంగోలు నగర కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం, విద్యాసంస్థలలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం, బాధితులను గుర్తించి డీ-అడిక్షన్ సెంటర్లకు తరలించడం, యువతను క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం అందరూ కలిసి యాత్ర యొక్క వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి
ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు బుధవారం ఉదయం కొత్తపట్నం మండలం లోని అన్ని గ్రామాల నాయుకులతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలోకి తీసుకోని వెళ్ళాలి అన్ని పల్లె పండగ -1, పల్లె పండగ-2 లలో గ్రామాలలో 40 కోట్లకు పైగా జరిగిన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్, తారు రోడ్లు , ఇతర అభివృద్ధి పనుల గురించి వివరించడం జరిగింది. మండలానికి కొత్తపట్నం రోడ్డు, కోస్టల్ రోడ్డు మంజూరు చేపించి త్వరలో పనులు చెప్పట్టడం జరుగుతుందన్నారు. ఫిషింగ్ హార్బర్ పనులు కూడా త్వరలో మొదలు పెట్టడం జరుగుతున్నది అన్ని జనార్దన్ రావు తెలిపారు. మండలంలో టీడీపీ నాయకులు అందరూ కూడా కష్టపడి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగా పనిచేసి కూటమి ప్రభుత్వం గెలుపొందే విధంగా పనిచేయాలని జనార్దన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, మండలం అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు రామచంద్ర గౌడ్, చేపల జాలరావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

ఒంగోలులోని మంగమూరు రోడ్డులో బుధవారం మర్రిచేట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో 50 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 28,14,495 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యం ఖర్చులకోసం రాజకీయాలకు అతీతంగా పేదల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పేదవాడు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటే వారికి సీఎంఆర్ఏఫ్ నుండి నగదును అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు,టీడీపీ సీనియర్ నాయకులు అడకా స్వాములు, మద్దిపాడు మండల సీనియర్ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, ఏప్రిల్ 1)

మండల కేంద్రమైన త్రిపురాంతకంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ,ప్రజలకు సంక్షేమాన్ని అందించడం అనేది కేవలం కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని, అది కూడా ప్రతినెల 1వ తేదీనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పంపిణీ చేస్తున్నామని, ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తుతెరగాలని, అంతేకాకుండా గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పెన్షన్ దారులను దారుణంగా మోసం చేశారని వెయ్యి రూపాయలు పెంచేందుకు జగన్మోహన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని ,కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి వేయి రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదని, అంతేకాకుండా ప్రతి నెల ఒకటవ తేదీన వృద్ధులకు రూ 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తిస్థాయి దివ్యాంగులకు రూ.15 వేలు పంపిణీ చేస్తూ దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతిపెద్ద సంక్షేమ రాష్ట్రంగా మన రాష్ట్రం నిలిచిందన్నారు .ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం ఆసరాగా ఉంటుందని , ఇది మాటల ప్రభుత్వం కాదు ,చేతల ప్రభుత్వమని, కూటమి ప్రభుత్వం పేదల జీవితంలో వెలుగులు నింపే మంచి ప్రభుత్వమని ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి కావాలంటే కుటమి ప్రభుత్వమే ఉండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు కానివ్వండి, త్రిపురాంతకం టు ఎర్రగొండపాలెం రోడ్డు మరియు ధూపాడ్ టు నడిగడ్డ రోడ్డు, త్రిపురాంతకం టు మిరియంపల్లి రోడ్డు అంతేకాకుండా త్రిపురాంతకం టు అమ్మవారి దగ్గరికి వెళ్లే ఎన్ఎస్పి కెనాల్ పై రెండో వంతెన నిర్మాణం మా టైం లోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మార్కాపురం జిల్లాను ఇస్తామని హామీ ఇచ్చాము దాన్ని అమలుపరిచామని, మా ప్రియతమ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆనాడు వెలిగొండ ప్రాజెక్టును శంకుస్థాపన చేశామని దానిని మరల ప్రారంభోత్సవం చేసేది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, రైతులకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ విజయభాస్కరు, మండల అభివృద్ధి అధికారి సాంబశివరావు,మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు వలరాజు, కూటమి నాయకులు దేవినేని శలమయ్య, కటికి కొండలు, బొమ్మనే లక్ష్మణరావు, గుత్తా వెంకటనారాయణ, వంకాయలపాటి అంకారావు, గుత్తా చంటి, జనసేన అధ్యక్షులు మల్లికార్జున్, బిజెపి అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున, పంచాయతీ సెక్రెటరీ రామసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు పెన్షన్దారులు తదితరులు పాల్గొన్నారు



మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు
సబ్సిడీ పై లబ్ధిదారులకు పలు పరికరాలు అందజేత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పేర్కొన్నారు. ఒంగోలులోని టిడిపి పార్టీ కార్యాలయంలో మత్స్యకారులకు సబ్సిడీ పరికరాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ గత పాలనలో మత్స్యకారులు ఎటువంటి అభివృద్ధిని నోచుకోలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారుల జీవితాలలో వెలుగు ప్రారంభమైందన్నారు. ఆధునిక జిపిఎస్ మీటర్ ద్వారా మత్స్యకారులు సముద్రంలో ఎక్కడ ఉన్న సమాచారాన్ని వేగవంతంగా కనుక్కోవచ్చన్నారు. మత్స్యకారులు ప్రధానంగా ఎదుర్కొంటున్న తమిళనాడు, పాండిచ్చేరి లకు చెందిన బోట్లు, వలలు వేసి మత్స్య సంపదనంతా దోచుకుపోతున్నాయన్నారు. దీనిపై ముఖ్యమంత్రి దృష్టికి అసెంబ్లీలో తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సముద్ర తీరంలో ఇతర రాష్ట్రాలకు చెందిన బొట్లు రాకుండా గస్తీని పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, కొత్త బోట్లను సిద్ధంగా ఉంచామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 17 మంది మత్స్యకారులకు సబ్సిడీ బోట్ల ఇంజిన్లు, ఆధునిక జిపిఎస్ యంత్రాలు, సేఫ్టీ జాకెట్లు ఎమ్మెల్యే అందజేశారు. మిగిలిన మత్స్యకారులకు కూడా త్వరలో సబ్సిడీ పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పి డి సి సి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, మత్స్యకారి సొసైటీ అధ్యక్షులు జి పేరయ్య, అధికారులు ఏడి శ్రీనివాసరావు, ఆశ, కొత్తపట్నం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

కనిగిరిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2026 భాగంగా హోమ్ కంపోస్టింగ్ పై శిక్షణ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 1)

స్వచ్ఛ సర్వేక్షన్ 2026, స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా కనిగిరి పురపాలక సంఘం కార్యాలయం నందు మునిసిపల్ కమిషనర్ పి. శ్రీధర్ ఆదేశాల మేరకు మెప్మా ఆర్పిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే తడి చెత్త లో భాగంగా కూరగాయల తొక్కలు, మిగిలిన ఆహారం వంటి సేంద్రీయ వ్యర్థాలతో సహజ ఎరువు తయారు చేసే విధానాన్ని వివరించారు. హోమ్ కంపోస్టింగ్ ద్వారా చెత్త పరిమాణం తగ్గడంతో పాటు మొక్కలకు అవసరమైన సేంద్రియ ఎరువును తయారు చేసుకొని పోషకాలు అందుతాయని తెలిపారు. 20 లీటర్ల బకెట్‌లో రంధ్రాలు చేసి, సేంద్రీయ వ్యర్థాలను పొరలుగా వేసి ప్రతి 2-3 రోజులకు కలుపుతూ 60 రోజులలో నాణ్యమైన కంపోస్ట్ తయారు చేసుకోవచ్చని శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ ప్రయోగాత్మకంగా వివరించారు.ఎన్ఐఆర్డీ సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్, గుడ్ హెల్త్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం మట్టి, నీటిలోకి చేరి ఆహార గొలుసు ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశించి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. కాబట్టి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఆరోగ్యకరమైన కుటుంబాల నిర్మాణంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని తెలిపారు.మెప్మా ప్రతినిధి రమణమ్మ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో ఉన్న మహిళలు పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనలో ముఖ్యపాత్ర పోషిస్తామని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్వర్ణ వార్డు శానిటరీ సెక్రటరీలు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ బాషా, మెప్మా సిఆర్పీలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

12వ పీఆర్‌సీ కమిషన్‌కు యుటీఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యర్యంలో నిరాహార దీక్ష







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన ప్రకాశం జిల్లా కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష జరిగినది. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ 12వ పిఆర్సీని అమలు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించాలని, సమస్యలు పరిష్కరించే వరకు వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. 12వ పిఆర్సీని అమలు చేయాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, పిఆర్సీ అమలు చేయకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టగానే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను చెల్లిస్తామని పేర్కొన్న కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా పిఆర్సీని అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కనీసం పిఆర్సీ చైర్మన్ ను కూడా నియమించకుండా కాలయాపన చేయడం పట్ల వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 8500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారని, ఇంకా 30 వేల కోట్ల పైబడిన బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులలో ఉందని చెబుతున్న కూటమి ప్రభుత్వ పెద్దలు, సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకోవడంలో ఆంతర్యం ఏమిటని వారు నిలదీశారు. జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని గుర్తెరిగి నడుచుకోవాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రతిపక్ష హోదాలో హామీలిచ్చిన కూటమి పెద్దలు అధికారం చేపట్టాక ఇచ్చిన హామీని విస్మరించడం ఉద్యోగులను వంచించడమేనన్నారు. సిపిఎస్ రద్దు విషయంలో ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని వారు పేర్కొన్నారు. డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని పేర్కొన్న కూటమి నేతలు, మూడు డిఏలను చెల్లించకుండా పెండింగ్లో ఉంచడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు మాట్లాడుతూ కరోనాలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం తగదన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ గవర్నమెంట్ గా చెప్పుకునే ఈ కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కరుణ చూపడం లేదన్న విషయం స్పష్టమవుతున్నదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన సరెండర్ లీవులు మూడేళ్లుగా చెల్లింపులకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ 12వ పిఆర్సీని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం మరింత తీవ్రతరమవుతుందని హెచ్చరించారు. జేఏసీ జిల్లా చైర్మన్ కె శరత్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ చేపట్టిన నిరాహార దీక్షకు జేఏసీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, ప్రకాశం జిల్లా జేఏసీ రీ కన్స్టక్షన్ అయిందని త్వరలోనే జేఏసీ అధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, జిల్లా సహాధ్యక్షుడు వై వెంకట్రావు, కోశాధికార, ఎన్ చిన్న స్వామి, సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, టి రాజశేఖర్, మీనిగా శీను,గోగుల కోటేశ్వరరావు , సీఐటీయు నాయకులు రమేష్, గోపాల్ రెడ్డి, మాల కొండయ్య, స్వర్ణ ప్రసాద్, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ముప్పరాజు కోటేశ్వరరావు గొర్రె పాటి మధుసూదన్ రావు , ఎం సంధ్యారాణి, కటకం జగదీశ్వరి, శారదమ్మ, ఉషారాణి, ఆశాలత, ఎస్ హజీరా బేగం,కే వెంకయ్య, కాట్రగడ్డ రమేష్ బాబు, వీరయ్య, తిరుపతిరెడ్డి, ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు జీవీ శేషయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

అమరావతి బిల్లుకు ఆమోదం లభించడం ఏపీ కి చరిత్రాత్మక మైలురాయి

ప్రధాని నరేంద్ర మోదీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు

చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది

అమరావతి లక్ష్య సాధనలో నారా లోకేష్ పట్టుదల ప్రశంసనీయం

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)



అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కి జనార్దన్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్ర అభివృద్ధి, అమరావతి లక్ష్య సాధనలో యువ నాయకుడిగా నారా లోకేష్ చూపుతున్న చొరవ, పట్టుదల ప్రశంసనీయం తెలిపారు. రైతులతో సమస్వయం చేస్తూ రాజధాని నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు. అమరావతి కోసం 1631 రోజులు దీర్ఘకాలంగా పోరాడిన రైతుల త్యాగాలు, వారి కన్నీళ్లే ఈ విజయానికి మూల కారణమని అభినందించారు. ఈ చట్టబద్ధతతో రాష్ట్రానికి స్థిరత్వం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉలవపాడు రిజర్వ్ కాలనీలో చోరీ







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 1)

మండల కేంద్రమైన ఉలవపాడు రిజర్వ్ కాలనీ రెండో లైన్లో ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు రాగా ఉలవపాడు ఎస్ఐ జి. సుబ్బారావు తన సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది. ఉద్యోగం నిమిత్తం సికింద్రాబాద్ లో నివాసం ఉండే వ్యక్తి 45 రోజుల క్రితం ఉలవపాడు లోని ఇంటికి వచ్చి తిరిగి డ్యూటీ కి వెళ్ళారు. 31.03.2026 బుధవారం రోజున ఆ ఇంట్లో కింది పోర్షన్ లో అద్దెకి ఉండే వాళ్ళు పై ఇంటిలో దొంగతనం జరిగినట్లు గుర్తించి సమాచారం ఇవ్వడంతో ఆ వ్యక్తి సికింద్రాబాద్ నుంచి వచ్చి చూసుకోగా బీరువా పగలగొట్టి ఉంది. బీరువాలో వుండాల్సిన 8 సవర్ల నగలు చోరికి గురయ్యాయి. క్లూస్ టీమ్ వచ్చి సాక్ష్యాలు సేకరించారు. కందుకూరు డిఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కందుకూరు సీఐ షేక్ అన్వర్ భాష, సిసిఎస్ సిఐ భీమానాయక్ నేర స్థలాన్ని పరిశీలించారు. ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఉలవపాడు ఎస్ఐ జి సుబ్బారావు తెలియజేశారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 1)

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముతముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కంభం గ్రామపంచాయతీ పరిధిలోని జుమ్మా మసీద్ చిన్నవసి కూరగాయల మార్కెట్ పరిధిలో ఇంటింటికి తిరిగి ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు పటాన్ నాగర్ వలి ఖాన్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం ఝాన్సీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిలో విస్తృతంగా పర్యటించిన మంత్రి

లబ్ధిదారులకు పెన్షన్ అందజేత

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 1)

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అద్దంకి మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పేరాయపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకున్న మంత్రి, వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించి అవగాహన కల్పించారు. పింఛన్లు, గృహాలు, విద్యుత్, తాగునీటి వంటి ప్రాథమిక సదుపాయాలు ప్రతి కుటుంబానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పేరాయపాలెం కాలనీలో కేంద్ర ప్రభుత్వ పీఎం సూర్యఘర్ రూఫ్‌టాప్ సోలార్ పథకాన్ని ప్రారంభించారు. ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి నాటికి కనీసం 2 వేల సూర్యఘర్ కనెక్షన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ పథకం విజయవంతం కావడానికి ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రూ. 4.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అద్దంకి పరిసర ప్రాంతాల్లో దీర్ఘకాలంగా ఉన్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సబ్‌స్టేషన్ కీలకంగా మారుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా, నాణ్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని పేర్కొన్నారు.













రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుస్తా

ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా గెలిచి తీరుతా

అవినీతి రహిత రాజకీయాలే నా లక్ష్యం

పేదల రేషన్ బియ్యం సైతం మెక్కుతున్న నేటి, నాటి ఎమ్మెల్యేలు

ఒంగోలులో దామచర్ల, బాలినేని కీచులాటలు


కొళాయి దగ్గర మహిళల కీచులాటల్లా కనిపిస్తున్నాయి

ఎన్టీఆర్ నాకు స్ఫూర్తి

మీడియా సమావేశంలో

మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఈదర హరిబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 1)



రాజకీయ శూన్యత ఏర్పడిన ప్రతిసారి తాను యాక్టివ్ అవుతానని, ఒంగోలులో ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపిస్తుందని అందుకే వచ్చే ఎన్నికలలో తాను ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడమే కాకుండా, గెలుస్తానని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఈదర హరిబాబు పేర్కొన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో ఈదర హరిబాబు బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వారు పెట్టిన ఖర్చులు రాబట్టుకునేందుకు అన్ని రకాల అవినీతికి పాల్పడ్డారన్నారు. చివరకు పేదలకు రేషన్ బియ్యాన్ని సైతం మెక్కే స్థాయికి రాజకీయాలను దిగజార్చారన్నారు. రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఎన్టీఆర్ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి కేవలం 9 నెలల వ్యవధిలోని అధికారంలోకి వచ్చారన్నారు. అవినీతి రహితంగా ప్రజా పాలన సాగించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తాను కూడా అమ్మనబ్రోలు సర్పంచిగా, నాగులుప్పలపాడు మండల వైస్ ఎంపీపీ గా, ఒంగోలు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఇండిపెండెంట్ గానే గెలిచి, అవినీతి రహిత పాలన అందించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికీ ఒంగోలు నియోజక వర్గంలో ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, అవినీతి రహిత సమాజాన్ని కోరుకునేవారు ఉన్నారని, వారి సహాయ సహకారాలతో తాను ఎమ్మెల్యేగా గెలుస్తానని పేర్కొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిలు రాజకీయాలలోకి రాకముందు స్వచ్ఛమైన మనసు కలగిన వారు . అయితే నేటి రాజకీయాలు వారిని అలా మార్చాయన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయాల కోసమే తాను రానున్న ఎన్నికల బరిలో దిగనున్నట్లు పేర్కొన్నారు. దామచర్ల, బాలినేని లకు ప్రత్యామ్నాయంగా తాను గాని, తన కుమారుడు భరత్ గాని వచ్చే ఎన్నికలలో ఒంగోలు నుండి పోటీ చేస్తామని, తమ సిద్ధాంతాలు నచ్చి ఏ రాజకీయ పార్టీ అయినా సీటు ఇస్తే ఆ పార్టీ ద్వారా కూడా పోటీ చేసే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఈదర హరిబాబు పేర్కొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

చేనేతలకు కూటమి ప్రభుత్వం చేయూత

నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన ఉచిత విద్యుత్
చేనేత సంక్షేమంలో కూటమి ప్రభుత్వానికి నూతన అధ్యాయం
నేటి నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ సరఫరా
సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి
లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందోత్సాహాలు

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 1)

చేనేత కుటుంబాల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేయడం, వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి నూతన శక్తిని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మండలంలో లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, చేనేత పరిశ్రమను కాపాడటం అంటే లక్షలాది కుటుంబాల భవిష్యత్తునుకాపాడటమేనని అన్నారు. మగ్గంపై నేసే నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా వారి నెలవారీ ఖర్చులు గణనీయంగా తగ్గి, ఆదాయం పెరగడానికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు.



ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు సంకల్పం...

చేనేత రంగానికి ఎన్టీఆర్ ఇచ్చిన ప్రాధాన్యాన్ని గుర్తుచేసిన ఎమ్మెల్యే, అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేనేత అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ అమలు చేస్తోందన్నారు. నూతన టెక్స్‌టైల్స్ పాలసీలు, మెగా క్లస్టర్లు, టెక్స్‌టైల్స్ పార్కులు, నూలు సబ్సిడీ వంటి చర్యలతో పరిశ్రమకు కొత్త ఊపిరి పోసినట్లు వివరించారు.

చేనేతకు మహర్దశ, కూటమి పాలనతో మారిన దిశ....

గత ప్రభుత్వ కాలంలో ఆప్కో నష్టాల్లో కూరుకుపోయి, చేనేత సహకార సంఘాలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆప్కోను గాడిలో పెట్టి, సహకార సంఘాలకు బకాయిలు చెల్లించడం, బ్యాంకు రుణాలు అందించడం వంటి చర్యలతో రంగాన్ని పునరుద్ధరించామని చెప్పారు.

సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం...

నేతన్నల సంక్షేమంతో పాటు పరిశ్రమ అభివృద్ధి కూడా సమాంతరంగా సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను రూ. 4 వేల వరకు పెంచడం, ముద్ర పథకం ద్వారా వేలాది చేనేత కార్మికులకు రుణాలు అందించడం, ఆధునిక డిజైన్లపై శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు చేపట్టామని వివరించారు.అదే విధంగా, జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద రాష్ట్రంలో మెగా క్లస్టర్లు, చిన్న క్లస్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నామని తెలిపారు.

డిజిటలైజేషన్‌తో పెరిగిన అమ్మకాలు.....

ఆప్కోలో డిజిటలైజేషన్, ఈ-కామర్స్ విక్రయాలు, ఫోన్‌పే వంటి సాంకేతికతల ప్రవేశపెట్టడంతో చేనేత వస్త్రాల అమ్మకాలు గణనీయంగా పెరిగాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సంస్కరణలకు జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు.

నేతన్నల గౌరవప్రద జీవనమే లక్ష్యం....

త్వరలోనే 'నేతన్న భరోసా' పథకం కింద చేనేత కుటుంబాలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా వారి ఆరోగ్య భద్రతకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు."చేనేత కుటుంబాలు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. అందుకే మా ప్రభుత్వం నేతన్నల కోసం ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంది," అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్టూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, చేనేత సంఘం నేతలు గుంటి వెంకటేశ్వర్లు ,జంజనం సాయి ,బిపిఎసిఎస్ అధ్యక్షుడు తాటి నాగార్జున, సర్పంచ్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ విజయ సునీత





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 1)

మార్కాపురం జిల్లాలో ప్రధానంగా నెలకొన్న రెవెన్యూ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం మార్కాపురం కలెక్టరేట్లో జిల్లాలోని తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 6 నెలలు రెవెన్యూ సమస్యల పైనే దృష్టి పెడతానని తెలిపారు. రీ సర్వే జరిగే గ్రామాలకు ప్రతిరోజు తహసిల్దార్లు వెళ్లాలన్నారు. మ్యుటేషన్స్, 22ఏ భూములు, ఇతరుల భూములు వంటి వాటిలో చెడ్డ పేరు రాకుండా అధికారులు చూసుకోవాలన్నారు. రెవెన్యూ చట్టానికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ముఖ్యంగా వీఆర్వోలు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పద్ధతి మార్చుకోపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పదే పదే వచ్చే అర్జీదారులను నేరుగా కలసి ఫీల్డ్ సర్వే చేయాలన్నారు. పీజీఆర్ఎస్ పై ప్రతిరోజు రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి నుంచి అయినా సమస్యలను తగ్గించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, కనిగిరి ఇంచార్జి ఆర్డీవో శివరామిరెడ్డి, డీఎస్ఓ అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

ఈ వేసవిలో అద్దంకి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు సురక్షిత త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. బుధవారం అద్దంకి ఆర్డిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీ రాజాబాబు, అద్దంకి రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్., ఇరిగేషన్, మున్సిపల్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై అలాగే కొరిశపాడు రిజర్వాయర్ కు సంబంధించి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపులపై సమీక్షించి, దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొరిశపాడు రిజర్వాయర్ కు సంబంధించి నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల ప్రక్రియ త్వరగా పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వేసవిలో అద్దంకి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు సురక్షిత త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత డిసెంబర్ మాసంలో జల సురక్ష మాసంలో భాగంగా తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం, వాటర్ ను టెస్ట్ చేయడం, చేతిపంపులకు, కుళాయిలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడం, తాగునీటి వనరుల వద్ద జంగిల్ క్లియరెన్స్ చేపట్టడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు జల సురక్ష కార్యక్రమాన్ని మిషన్ మోడ్ లో చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఎక్కడా తాగు నీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో వర్షం నీరు వృధాగా పోకుండా జల సంరక్షణ కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టేలా ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వేసవిలో చెరువులు, కాలువల పూడికతీత పనులు, జంగిల్ క్లియరెన్స్ చేపట్టడం, లింక్ కెనాల్స్ క్లియర్ చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ సర్వేలో ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా అధికారుల పనితీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా, శానిటేషన్ నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐ.వి.ఆర్.ఎస్. సర్వేలో ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా మున్సిపల్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దంకి పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలపై ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం, చేతిపంపులకు, కుళాయిలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడం, భూగర్భ నీటిమట్టం పెంచడం వంటి పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్సన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ నాగేశ్వరరావు, ఎస్డిసి విజయ జ్యోతి, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ వనిత వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 1)

చిన్నగంజాం గ్రామంలోని అర్యవైశ్య బజార్ నందు మండల వాసవి క్లబ్ వనిత వారిచే ఏర్పాటు చేసిన వంద రోజులు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం14 రోజున మోటుమర్రి రామసుబ్బారావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి లు మజ్జిగ పంపిణీని చేసినట్లు వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి తెలిపారు.ఇ సందర్భంగా ఉమామహేశ్వరి మాట్లాడుతూ గత కోన్ని సంవత్సరాలుగా క్లబ్ తరుపున గ్రామంలోని ప్రయాణికులకు వేసవి వేడికి ఉపసమానం కోసం అందిస్తున్న వంద రోజుల పాటు ఉచిత మజ్జిగ అందజేస్తున్నామన్నారు.వంద రోజుల మజ్జిగ పంపిణీలో భాగంగా రామసుబ్బారావు- రాజ్యలక్ష్మి దంపతులు పది రోజులు పాటు మజ్జిగ పంపిణీ మరియు చలివేంద్రంకు సహకరించినట్లు తెలియజేసారు.ఇ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరి,సెక్రటరీ భయ్యా సునీత ,ట్రెజరర్ సంక మీనాక్షమ్మ , జోన్ చైర్మన్ వేద కృష్ణకుమారి, రీజన్ చైర్మన్ పొట్టి శైలజ,మోటుమర్రి రామసుబ్బారావు, తుమ్మలపెంట జయరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి జిఎఫ్ఎల్ఎన్ పోటీల్లో సత్తా చాటిన కంభం విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 1)

మండలంలోని విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయి జి.ఎఫ్.ఎల్.ఎన్ (పునాది స్థాయి అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం) ప్రతిభా పోటీల్లో విశేష ఫలితాలను సాధించారు. బుధవారం మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 21 మండలాల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో కంభం మండలానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపారు. కంభం పార్కు వీధి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి వేదాన్ష్ 3వ తరగతి విభాగంలో ద్వితీయ స్థానం సాధించి తన ప్రతిభను రుజువు చేశాడు. అలాగే ఎం.ఆర్. జంగంగుంట్ల పాఠశాల విద్యార్థి అంబేడ్కర్ 4వ తరగతిలో ద్వితీయ స్థానం పొందగా, అదే పాఠశాలకు చెందిన రిషితా రెడ్డి 5వ తరగతిలో తృతీయ స్థానం సాధించి కంభం మండలానికి గౌరవ ప్రతిష్టలను తీసుకువచ్చారు. జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను జిల్లా స్థాయి అధికారులు ప్రశంసించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేసి వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు అబ్దుల్ సత్తార్, టి.శ్రీనివాసులు మాట్లాడుతూ, "విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే పఠనం, గణితం వంటి అంశాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని, ఈ పునాది స్థాయి అక్షరాస్యత కార్యక్రమం అందుకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నదని" తెలిపారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, సదరు పాఠశాలల ఉపాధ్యాయులను, ప్రధాన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా సముదాయ ప్రధాన ఉపాధ్యాయులు, వనరుల వ్యక్తులు (సి.ఆర్.పిలు), మండల వనరుల కేంద్ర (ఎం.ఆర్.సి) సిబ్బంది, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆనందం వ్యక్తం చేస్తూ, పిల్లల సాధనకు తోడ్పడిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

మోదేపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన గొట్టిపాటి







(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 1)

మోదేపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైస్సును ఆయన ప్రారంభించారు. ఈ పనుల ద్వారా గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గి పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా రూ.30 లక్షల వ్యయంతో ఎస్సీ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. ఈ కమ్యూనిటీ హాల్ స్థానిక ప్రజలకు వివాహాలు, సమావేశాలు, ఇతర సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడనుంది. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో రహదారులు, కాలువలు, సామాజిక భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

సీఐటీయూ ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించిన అంగన్‌వాడీలు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 1)

కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని ఉలవపాడు లోని ఉలవపాడు 3వ సచివాలయం వద్ద, కరేడు 3వ సచివాలయం వద్ద, చాకిచెర్ల సచివాలయం వద్ద, ఆత్మకూరు అంగన్వాడి కేంద్రం వద్ద అంగన్వాడీ లు, సిఐటియు కార్యకర్తలు నల్ల రిబ్బన్ లు పెట్టుకొని, నల్ల జెండా ను ప్రదర్శించి ఈరోజు బ్లాక్ డే ను పాటిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది కార్మికులు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేశారని గుర్తు చేశారు. అయినా ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగలేదు అన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి కొత్తగా తెచ్చిన 4లేబర్ కోడ్ లను రద్దుచేసి, కేంద్రప్రభుత్వం పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. ఉలవపాడు, ఆత్మకూరు, చాకిచెర్ల, కరేడు గ్రామాలలో జరిగిన నిరసన కార్యక్రమాలలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సాదు.చెన్న కేశవులు, సీఐటీయూ ఉలవపాడు సిఐటియు మండల కో కన్వీనర్ సిహెచ్ ఇందిరావతి. సీఐటీయూ ఉలవపాడు మండల సహాయ కార్యదర్శి ఎస్.గీత, అంగన్వాడీ లు డి. వెంకటరమణమ్మ, వై కోటేశ్వరమ్మ, కే తిరుపతమ్మ, జే ప్రవీణ, ఎస్.కె సుల్తాన్ బీ, మార్తమ్మ, సురేఖ, సృజన, పోలుబోయిన పద్మ, మాధవి, మౌనిక, ఎన్ సుశీల, కే కుమారి, పి పోలమ్మ, అంగన్వాడి హెల్పర్ వి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు చేయాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 1)

కనిగిరి పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10,270 అసెస్మెంట్లు గాను రూ. 3.81 కోట్లు ఇంటిపన్నులు , రూ. 16.5 లక్షలు నీటిపన్నులు వసూలు చేయడం జరిగిందని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రూ. 47 లక్షల మేర అధికంగా పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ వసూలు మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది సమిష్టి కృషితో వసూలు చేసారని తెలిపారు. పన్ను వసూళ్లు పెరుగుదల పురపాలక సంస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించి సహకరించినందుకు, మునిసిపల్, సచివాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఇదే విధంగా సహకారం అందించాలని కోరారు.

జగన్‌ను కలిసిన చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు



(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 1)

చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు, పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. చేపట్టవలసిన కార్యక్రమాలపై జగన్ పలు సూచనలు చేశారు.

జగన్ అమరావతికి వ్యతిరేకం కాదు

కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకం
అమరావతి రైతులను కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుంది
టెండర్లలో గూడుపుఠాణి
టెంపరరీ నిర్మాణాలకి నిధులు ఖర్చు
అమలు కాని వాగ్దానాలు
మీడియా సమావేశంలో వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ కారుమూడి వెంకట నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 1)

అమరావతి రాజధాని విషయంలో జగన్ వ్యతిరేకి కాదని, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకమని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో జిల్లాలోని నియోజకవర్గాల ఇన్చార్జిలతో, నాయకులతో బుధవారం సమావేశాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కారుమూడి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి పాలనకు ఎటువంటి అడ్డంకులు లేవన్నారు. కానీ చెపడుతున్న పనులు మాత్రం కనిపించడం లేదన్నారు. అప్పులు తీసుకొని, అవినీతి చేసుకొని, ప్రజల డబ్బులు, ప్రశ్నిస్తే దాన్ని దారి మళ్లించేందుకు బురద చల్లడం కూటమి పాలన యొక్క అసలు స్వరూపం అన్నారు. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగానే అసెంబ్లీలో తీర్మానం పేరిట డ్రామా అన్నారు. రెండో విడత పొలింగ్ చేసిన డ్రామా ఇది అన్నారు. అధికారంలో ఉన్న చంద్రబాబు 2028 లోపు రాజధాని పూర్తి చేస్తామని చెబుతున్నారు అన్నారు. అదే సమయంలో ఎవరైనా మార్చేస్తారు అనే ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మీ పైన మీకే నమ్మకం లేదన్న సంకేతం ప్రజలకు ఇస్తున్నారన్నారు. అమరావతి పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి మరీ ప్లాట్ల డెవలప్మెంట్లేవు అన్నారు. రోడ్లు లేవన్నారు. కొన్ని ప్లాట్లు చెరువులో ఉన్నాయన్నారు. తన ప్లాటు ఎక్కడ ఉందో కూడా తెలియని రైతులు ఉన్నారన్నారు. కుటుంబ అవసరాలు తీర్చుకోలేక, పిల్లల పెళ్లిళ్లు చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అమరావతి కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని, ఎవరు అడ్డుపడ్డారని, ఎవరు వ్యతిరేకించారని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. 2014 -19 సమయంలో రాజధాని నిర్మాణానికి 5 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. కానీ ఇప్పటికీ ఆ పనులు కనిపించడం లేదన్నారు. కొత్త భవనాలు కట్టకుండా డిజైన్ల పేరుతో రూ. 400 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. పాత టెండర్లను రద్దుచేసి మళ్లీ టెండర్ల పిలవటం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఏడేళ్లలో చంద్రబాబు రాజధాని కోసం చేసింది ఏమీ లేదన్నారు. కొత్తగా ఒక పర్మినెంట్ బిల్డింగ్ కూడా కట్టలేదన్నారు. టెండర్లు





కొద్దిమంది కంపెనీలకే ఇవ్వడం, నాలుగు శాతం అదనపు నిధులతో పనులు ఇవ్వడం అవినీతికి పరాకాష్ట అన్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని చెప్తున్నారన్నారు. అయితే ఎందుకు రూ. 47 వేల కోట్ల అప్పులు తీసుకున్నారు చెప్పాలన్నారు. ఏడేళ్ల కాలంలో ఇప్పటివరకు ఒక పైసా కూడా రాబడి లేదన్నారు. ఈ భారం ఎవరి మీద వేస్తారు చెప్పాలన్నారు. చంద్రబాబు లక్ష్యం రాజధాని నిర్మాణం కాదని, దాని పేరుతో సంపద సృష్టించడం, తన అనుచరులకు, బినామీలకు లాభం చేకూర్చటమే అసలు ఉద్దేశం అన్నారు. వైసిపి అభివృద్ధికరణలో అమరావతిని వ్యతిరేకించలేదన్నారు. అభ్యంతరం అవినీతి మీద మాత్రమే అన్నారు. జగన్ అమరావతిలో ఇల్లు కూడా నిర్మించుకున్నారన్నారు. అమరావతిపై జగన్ కి వ్యతిరేకత లేదనేది స్పష్టం అన్నారు. హైపర్ లూప్, ఒలంపిక్స్ వంటి పెద్ద పెద్ద ప్రకటన చేస్తున్న కూటమి ప్రభుత్వం అవి ఎక్కడికి పోయాయో చెప్పాలన్నారు. ఈ ప్రజలను ఆకట్టుకునే మాటలే తప్ప, అమలు చేసే సంకల్పం చంద్రబాబుకు లేదని విమర్శించారు. సమావేశంలో దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, నియోజకవర్గ ఇన్చార్జిలు చుండూరి రవిబాబు, దద్దాల నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఇండో అమెరికన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ , ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా సర్వజన సేవా సమితి సహకారంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి ఆహారపు అలవాట్లు మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లు క్యాన్సర్ బారిన పడటానికి కారణం అవుతున్నాయని అయితే ముందస్తుగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం వలన ఈ ప్రాణాంతకమైన వ్యాధి నుండి బయటపడవచ్చు అని తెలిపారు. ప్రకాశం జిల్లా నుండి చాలామంది క్యాన్సర్ పేషెంట్లు ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్ లోని బసవతారకం హాస్పిటల్ కి వెళ్తున్నారని.... కార్పొరేట్ స్థాయి క్యాన్సర్ వైద్యాన్ని ఒంగోలు నియోజకవర్గ ప్రజల కోసం ఈరోజు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహి స్తున్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ మరియు ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజ్మెంట్ , వైద్య సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఉమాపతి చౌదరి గారు మాట్లాడుతూ" ప్రివెన్షన్ ఇస్ బెటర్ దెన్ క్యూర్"అనే నినాదంతో ముందస్తుగానే క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం వలన క్యాన్సర్ బారి నుండి బయటపడవచ్చు అని తెలియజేశారు.. ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చావల ప్రకాష్ మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంరక్షణార్థం క్యాన్సర్ బాధితులకు, మరియు నిర్ధారణ చేయించుకోవాలి అనుకున్నవారికి వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. ఈ వైద్య శిబిరం నందు ఉచితంగా మామోగ్రఫీ, ఎక్సరె, పాప్ స్మియర్ వంటి పరీక్షలు ఉచితంగా చేసి అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సమక్షంలో వైద్య సలహాలు అందజేస్తున్నారని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ కాప అనిల్ కుమార్ , డాక్టర్ పోకూరి శ్రీనివాస్ , డాక్టర్ గోనుగుంట్ల శ్రీనివాస్, డాక్టర్ ఎన్ పవన్ కుమార్ డాక్టర్ అల్లాడి సాత్విక్ , డాక్టర్ రాధా, డాక్టర్ జయవర్ధన్ , డాక్టర్ భరత్ , బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ రవి శంకర్, డాక్టర్ సౌమ్య , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ లక్ష్మణ్, ఉపాస్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ బి ఆనంద్ కుమార్ , మార్కెటింగ్ మేనేజర్ ఖాసీం సైదా , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నోవా 9144 మొక్కజొన్న పంటను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి

మేలు జాతి విత్తనాలు వాడాలని రైతులకు పిలుపు
అకాల వర్షాలు, తెగుళ్లకు తట్టుకునే శక్తి
ఎకరానికి 50-55 క్వింటాళ్ల దిగుబడితో రైతుల్లో ఆనందం



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఏప్రిల్ 1)

మార్టూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో సాగు చేసిన నోవా 9144 మొక్కజొన్న జాతి పంటను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట స్థితిగతులను తెలుసుకుని, దిగుబడులపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా రైతులు వెల్లడించిన వివరాల ప్రకారం, నోవా 9144 , నోవా 789జాతి మొక్కజొన్న అకాల వర్షాలు, సాధారణంగా వచ్చే తెగుళ్లను సమర్థంగా ఎదుర్కొని మంచి పెరుగుదల చూపిందని తెలిపారు. పంట స్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే, మొక్కల దృఢత్వం, కంకుల పరిమాణం, గింజల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎకరానికి 50 నుంచి 55 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం రైతులకు ఆశాజనకంగా మారిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఈ స్థాయి దిగుబడి రైతులకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,"సరికొత్త, మెరుగైన జాతి విత్తనాలను ఎంచుకోవడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించగలరని నోవా 9144,నోవా 789 పంట నిరూపించిందని తెలిపారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే వ్యవసాయం లాభదాయకంగా మారుతుందని అన్నారు. రైతులు కూడా ఈ జాతి పంటపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ కాలంలో మంచి దిగుబడి రావడం, వర్షాలకు నిలబడే సామర్థ్యం ఉండడం వల్ల తమకు నష్టాలు తగ్గాయని తెలిపారు.

మేలు జాతి విత్తనాలు వినియోగించాలి

ఎమ్మెల్యే పిలుపు : రైతులు ధృవీకరించిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే వాడాలని, వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ సాగు చేస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. భవిష్యత్తులో కూడా రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే పర్యటనతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది. అధిక దిగుబడులు ఇచ్చే జాతులపై ఆసక్తి పెరిగి, తదుపరి సీజన్‌లో మరింత విస్తీర్ణంలో నోవా 9144 సాగు చేయాలని రైతులు సంకల్పం వ్యక్తం చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com